


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 265 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల శుక్రవారం 29 మే 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 265 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA FRI 29 MAY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

పెన్ పవర్ డెస్క్: అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్–బెట్వా ప్రాజెక్టు ఓ నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్–బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా

- మిగతా 2లో




## న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది .. మద్రాస్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:తమిళ చిత్రం కరుప్పు నిషేధించాలంటూ వేసిన పిటిషన్ పై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. న్యాయ వ్యవస్థను చెడుగా చిత్రీకరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను కోర్టు పూర్తిగా కొట్టివేసింది.

- మిగతా 2లో




వివరాలు 2లో..



## యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నామన్న మంత్రి లోకేష్
- అవకాశాలకు అనుగుణంగా యువతను నైపుణ్య వనరులుగా తీర్చిదిద్దుతాం
- సోషల్ మీడియాలోని ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- విజయానికి దగ్గరి దారులు లేవని, కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు
- యువత రాజకీయాల్లోకి రావాలని, టీడీపీ అవకాశాలు కల్పిస్తుందని పిలుపు

పెన్ పవర్ డెస్క్:యువత అంకితభావం, సమష్టి కృషి, త్యాగనిరతి వంటి గుణాలను అలవర్చుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకునేందుకు యువతను నైపుణ్యం కలిగిన మానవ వనరులుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ

- మిగతా 2లో

## ఎకరం రూ.237 కోట్లు.. రాయదుర్గంలో రికార్డు ధర

- టీజీఐఐసీ వేలంలో రికార్డు ధర పలికిన ధర
- పాన్ మక్తాలోని సర్వే నెంబర్‌లోని 6 ఎకరాల 29 గుంటలకు వేలం
- వేలంలో భూమిని దక్కించుకున్న గౌర వెంచర్స్




పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ నగరంలో భూమి మరోసారి రికార్డు ధర పలికింది. టీజీఐఐసీ వేలంలో ఎకరా భూమి రూ.237 కోట్లు పలికి సరికొత్త రికార్డును సృష్టించింది. రాయదుర్గంలోని పాన్ మక్తాలోని సర్వే నెంబర్ 83/1లో 6 ఎకరాల 29 గుంటలకు వేలం వేశారు.

- మిగతా 2లో

## జగన్ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు



- మద్యం కుంభకోణంలో జగన్ మాజీ పీఏ కేఎన్ఆర్ ఇంట్లో సిట్ సోదాలు
- విజయవాడలోని నివాసంలో తనిఖీలు, సిట్ ఆఫీసులో కొనసాగుతున్న విచారణ
- కేఎన్ఆర్ భార్య పేరిట భారీగా ఆస్తులు, బ్యాంకు డిపాజిట్లు ఉన్నట్టు గుర్తింపు
- మొన్న 9.5 గంటల పాటు ప్రశ్నించిన అధికారులు.. నేడూ కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఇందులో భాగంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ వ్యక్తిగత సహాయకుడు

- మిగతా 2లో


## అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్న అచ్చెన్న
- చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్లే 2019లో టీడీపీకి నష్టం జరిగిందని వ్యాఖ్య
- వైసీపీ మరోసారి అధికారంలోకి రాకుండా పాతిపెడదామన్న అచ్చెన్న



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ పై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. మహానాడులో ఆయన మాట్లాడుతూ... జగన్ హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని అన్నారు. ఏ రాష్ట్రానికైనా పరిశ్రమల ద్వారానే ఆదాయం, ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

- మిగతా 2లో



## మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మహానాడుకు 11 లక్షల మంది హాజరయ్యారన్న నారా లోకేశ్
- వీరంతా ఈ-అటెండెన్స్ లో నమోదు చేయించుకున్నారని వెల్లడి
- అన్ని నియోజకవర్గాల్లో మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామన్న లోకేశ్
- రాజారెడ్డి అరాచకాలను ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:తొలిసారి హైబ్రిడ్ మోడల్ లో నిర్వహిస్తున్న మహానాడు సంచలన రికార్డు సృష్టించిందని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహానాడు కార్యక్రమాలకు 11 లక్షల మంది క్యాడర్ హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ–అటెండెన్స్ లో వీరంతా నమోదు

- మిగతా 2లో

## కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

- త్వరలో కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని వెల్లడి
- రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందన్న మంత్రి
- ఇక్కడ తయారయ్యే రైళ్లను స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగిస్తామన్న మంత్రి

- మిగతా 2లో



## సీఎం పదవికి రాజీనామా చేశాను...

### సిద్ధరామయ్య భావోద్వేగ ప్రకటన

- కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా
- అధిష్ఠానం ఆదేశాల మేరకే ఈ నిర్ణయమన్న సిద్ధూ
- గవర్నర్ కార్యాలయంలో రాజీనామా పత్రం సమర్పణ
- సీఎంగా అవకాశం ఇచ్చిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు
- పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానంటూ భావోద్వేగం

పెన్ పవర్ డెస్క్:కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో కలిసి బెంగళూరులోని

- మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

## కింగ్ మేకర్ టు కింగ్ : మూడేళ్ల వెయిటింగ్..
# ఐదు దశాబ్దాల కల.. సీఎంగా డీకే

కర్ణాటక రాజకీయాల్లో అత్యంత కీలకమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తదుపరి ముఖ్యమంత్రిగా డిప్యూటీ సీఎం, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ పేరును సిద్ధూ స్వయంగా ప్రకటించారు. 2023 ఎన్నికల్లో పార్టీని ఒంటిచేత్తో గెలిపించిన డీకే శివకుమార్ సీఎం కావాలని కలలు కన్నారు. కానీ, అప్పుడు కాంగ్రెస్ అధిష్టానం సీనియార్టీకి ప్రాధాన్యమిచ్చింది. అయితే పార్టీని గెలిపించిన డీకేకు న్యాయం చేస్తామని అప్పట్లోనే హామీ ఇచ్చింది. సిద్ధూ, డీకే మధ్య అధికారాన్ని పంచుతూ నిర్ణయం తీసుకుందని అంటున్నారు. నాటి ఒప్పందం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన బాధ్యతల నుంచి తప్పుకున్నారని చెబుతున్నారు.

### డీకే విధేయత

కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా ఎంపిక కానున్న డీకే శివకుమార్ కాంగ్రెస్ పార్టీ ట్రబుల్ షూటర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ ఎప్పుడు కష్టకాలంలో ఉన్నా ముందుగా డీకే రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. ఒక విధంగా కాంగ్రెస్ బాహుబలిగా కీర్తి గడించారు. గాంధీ కుటుంబానికి నమ్మిన బంటుగా కొనసాగుతున్నారు. మెజార్టీ శాసనసభ్యులు మద్దతు ఉన్నప్పటికీ మూడేళ్ల క్రితం పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉండిపోయారు. ఈ మధ్య కాలంలో ఎన్నో ఆఫర్లు వచ్చినా, కాంగ్రెస్ పార్టీపై విధేయతతో గడప దాటలేదని పరిశీలకులు చెబుతున్నారు. డీకే విధేయతకు ఎట్టకేలకు కాంగ్రెస్ పట్టం కట్టిందని విశ్లేషిస్తున్నారు.

### బలమైన ఆకాంక్ష

దశాబ్దాలుగా కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్న డీకే శివకుమార్ ఎప్పటికైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే బలమైన ఆకాంక్షతోనే పనిచేసినట్లు ఆయన గురించి తెలిసిన వారు చెబుతారు. ముఖ్యంగా 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో అధికారంలోకి తీసుకురావడంలో కేపీసీసీ అధ్యక్షుడిగా ఆయన వ్యూహాలు ప్రధాన పాత్ర పోషించాయని గుర్తు చేస్తున్నారు. ఆ సమయంలోనే ఆయన సీఎం పదవి కోసం గట్టిగా పట్టుబట్టినా, కాంగ్రెస్ అధిష్టానం సూచనతో వెనక్కి తగ్గారు. తన ఆకాంక్ష నెరవేర్చుకోడానికి మూడేళ్లుగా ఎంతో ఓపికగా నిరీక్షిస్తూ వచ్చారని అంటున్నారు.

### ట్రబుల్ షూటర్

కాంగ్రెస్ పార్టీలో డీకే శివకుమార్‌కు "ట్రబుల్ షూటర్"గా తిరుగులేని స్థానం ఉంది. పార్టీ ఎప్పుడు సంక్షోభంలో పడినా డీకే రంగంలోకి దిగుతారు. గతంలో గుజరాత్ రాజ్యసభ ఎన్నికల సమయంలో పార్టీ నేత అహ్మద్ పటేల్ గెలుపు కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కర్ణాటకకు తీసుకువచ్చి క్యాంపు నిర్వహించారు. ఆ విధంగా డీకే పేరు జాతీయ స్థాయిలో మారమోగిపోయింది. ఆ తర్వాత మహారాష్ట్రలో విలాస్‌రావ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వం సంక్షోభంలో ఉన్నప్పుడు అక్కడి ఎమ్మెల్యేలను బెంగళూరు రిసార్ట్స్‌లో ఉంచి క్యాంప్ రాజకీయాన్ని విజయవంతంగా నడిపారు. గాంధీ కుటుంబానికి అత్యంత నమ్మకస్తుడైన నాయకుడిగా కీర్తి గడించారు.

### విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్

డీకే శివకుమార్ తన విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ యూఐ) ద్వారా 1980ల్లో రాజకీయాల్లోకి వచ్చారు. అంటే దాదాపు 45 ఏళ్లుగా ఆయన కాంగ్రెస్ భావజాలంతోనే ప్రయాణిస్తున్నారు. 1985లో తొలిసారి సాతనూరు నియోజకవర్గం నుంచి జనతాదల్ నేత, మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడపై పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని శక్తిగా ఎదిగారు. ఇప్పటివరకు వరుసగా 8 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1989 తర్వాత రాజకీయంగా వెనక్కి తిరిగి చూసుకోలేదని అంటారు.

### వరుసగా 8 సార్లు ఎమ్మెల్యే

తొలుత సాతనూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన డీకే తర్వాత కనకపుర నియోజకవర్గానికి మారారు. 1989, 1994, 1999, 2004 ఎన్నికల్లో వరుసగా 4 సార్లు కనకపుర నుంచి గెలిచారు 1994లో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి మళ్లీ కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం కనకపుర నియోజకవర్గానికి మారారు. ఇప్పుడూ అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కనకపుర నుంచి 2008, 2013, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా 4 సార్లు గెలిచారు. 2023 ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచి ఏకంగా 1.22 లక్షల పైచిలుకు ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించడం గమనార్హం.

# జగన్ పీఏ కేఎన్ఆర్ నివాసంలో సిట్ తనిఖీలు

- మొదటి పేజి తరువాయి

(పీఏ) కె.నాగేశ్వరరెడ్డి (కేఎన్ఆర్) నివాసంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం తనిఖీలు చేపట్టింది. మద్యం లావాదేవీలకు సంబంధించి విజయవాడలోని ఆయన నివాసంలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు .మరోవైపు, సిట్ కార్యాలయంలో కేఎన్ఆర్‌ను అధికారులు విచారిస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటల నుంచి ఆయనను ప్రశ్నిస్తున్నారు. బుధవారం కూడా కేఎన్ఆర్‌ను సిట్ అధికారులు దాదాపు 9.5 గంటల పాటు విచారించిన విషయం తెలిసిందే. విచారణలో ఆయన పొంతనలేని సమాధానాలు ఇస్తున్నట్లు సమాచారం.సిట్ దర్యాప్తులో కేఎన్ఆర్ ఆస్తులకు సంబంధించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన భార్య శశికళ పేరిట తిరుపతి జిల్లాలో 10 ఎకరాల భూమి ఉన్నట్లు, ఆమె బ్యాంకు ఖాతాలో 2019–24 మధ్య సుమారు రూ. 19.86 కోట్లు జమ అయినట్లు అధికారులు గుర్తించినట్టు సమాచారం. వీటికి తోడు విజయ వాడలో ఒక కార్ షోరూంలో వాటా, హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులో ఫ్లాట్లు, పలు జిల్లాల్లో ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన కేఎన్ఆర్, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనూహ్యంగా ఆస్తులు కూడబెట్టిన కోణంలో సిట్ దర్యాప్తు చేస్తోంది. ఒకవైపు విచారణ కొనసాగుతుండగానే, మరోవైపు నివాసంలో సోదాలు జరగడం ఈ కేసులో తీవ్రతను తెలియజేస్తోంది.

# జల వివాదాలు.. రాష్ట్రాలకు మోదీ కీలక సూచన

- మొదటి పేజి తరువాయి

ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్– అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

# బాదంపప్పు బాగోతాలు - 6

## "నేనొచ్చేస్తున్నా..." అంటున్న సునీల్..!

- బాణాసంచా షాపుల రెన్యువల్స్‌కు లక్ష రూపాయల బేరం..?
- వసూళ్లలో బాదంపప్పు వాటా ఎంత..?
- నెలవారీ తడుపుడు ఎవరెవరికి చేరుతోంది..?
- విధుల కంటే వ్యక్తిగత వ్యవహారాలకే ప్రాధాన్యత..?
- "బుజ్జి" పేరుతో మొబైల్‌లో సేవ్ చేసిన వ్యక్తి ఎవరు..?
- డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలం ఏమిటి..?
- మాన్యువల్ ఎఫ్ఎంసీ మంజూరులో అసలు కథ ఏంటి..?
- తహసీల్దార్ అధికార పరిధి ఎంత వరకు..?
- ఐదు లక్షల వ్యవహారంలో వాటాల పంపకం జరిగిందా..?
- అధికారుల మౌనం వెనుక కారణాలేమిటి..?

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం/తాడేపల్లిగూడెం మే 28:** తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో ఇప్పుడు మరోసారి చిలక్కొట్టుడు సునీల్ పేరు చర్చనీయాంశంగా మారిందనే ప్రచారం జరుగుతోంది. బాణాసంచా దుకాణాల లైసెన్స్ రెన్యువల్స్ వ్యవహారంలో భారీ మొత్తాల బేరసారాలు జరిగినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాణాసంచా షాపులకు రెన్యువల్ చేయాలంటే అక్షరాలా లక్ష రూపాయల వరకు డిమాండ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అంటే మొత్తం 15 షాపు ల నుంచి అక్షరాల 15 లక్షలు..! అలాగే గత ఏడాది రెన్యూవల్ కోసం పది లక్షల వరకు కొట్టేశారని సమాచారం..! అయితే ఈ వ్యవహారంలో వసూలైన సొమ్ము ఎక్కడికి వెళుందింది..? ఇందులో ఎవరెవరికి వాటాలు చేరుతాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

స్థానిక వర్గాల కథనం ప్రకారం, ఈ వ్యవహారంలో కొంత మొత్తం నెలవారీగా కొందరు అధికారులకు చేరుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో నిజానిజాలు ఏంటి..? సంబంధిత అధికారులు స్పందిస్తారా..?

ఇదే సమయంలో విధులు నిర్వహించాల్సిన సమయంలోనే వి.ఆర్.ఓ బుజ్జితో సునీల్ సన్నిహితంగా వ్యవహరిస్తున్నాడనే ప్రచారం కూడా చర్చకు దారి తీసింది. తన మొబైల్ ఫోన్‌లో "బుజ్జి" పేరుతో సేవ్ చేసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

అలాగే ప్రస్తుతం సునీల్ వినియోగిస్తున్న కారుకు డౌన్ పేమెంట్ చెల్లించిన వ్యక్తికి ప్రతిఫలంగా ఎలాంటి సహాయం చేశాడు..? ఆ సహాయం అధికార పరిధిలో జరిగిందా..? లేక వ్యక్తిగత సంబంధాల కారణంగానా..? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

మరోవైపు మాన్యువల్ ఎఫ్.ఎం.సి మంజూరు చేసే విషయంలో తహసీల్దార్‌కు ఉన్న అధికారాలపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చట్టబద్ధ ప్రక్రియలను పాటించారా..? లేక ప్రభావాలు పనిచేశాయా..? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, మధ్యవర్తులు, స్థానిక నాయకుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ, సంబంధిత శాఖలు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే లంచాల ఆరోపణల మధ్య నిలబడితే ప్రజలు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి..? అర్హులైన వారికి అన్యాయం జరిగితే బాధ్యత ఎవరిది..? ప్రజల ఆస్తులకు, హక్కులకు భద్రత ఎక్కడ..? అనే ప్రశ్నలు ఇప్పుడు తాడేపల్లిగూడెం ప్రజల్లో చర్చకు దారి తీస్తున్నాయి.

**ఎపిసోడ్ - 16లో...**
**మున్సిపల్ కార్యాలయంలో కూడా బాదంపప్పు లింకులు ఉన్నాయా..?**
**మున్సిపల్ కార్యాలయంలో మరికొంతమంది లంచగొండి అధికారులు పెచ్చుమీరుతున్నారని సమాచారం.. నోటు లేనిదే... పేపర్ కదలని పరిస్థితి..?**
**కర్త కర్మ క్రియ గా త్రిమూర్తులు..? రానున్న ఎపిసోడ్ లలో వీరి బాగోతాలన్నీ ఆధారాలతో సహా... పాఠకుల ముందుకు..!**
**"పెన్ పవర్ ప్రశ్నించడం మన హక్కు"**

# యువతకు అవకాశాల వెల్లువ.. నైపుణ్యాలతో సిద్ధంగా ఉండండి

- మొదటి పేజి తరువాయి

లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మహానాడు సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో "జెన్–జీ" యువతతో ఆయన ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వ దార్శనికతను వివరించారు.

### క్లస్టర్ విధానంతో పారిశ్రామిక ప్రగతి

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం క్లస్టర్ ఆధారిత విధానంతో ముందుకు సాగుతోందని లోకేష్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను గుర్తించామని, డేటా, ఐటీ, క్వాంటం టెక్నాలజీ, రాయలసీమలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధన వనరుల వంటి రంగాల్లో ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివల్ల ఒకేచోట ప్రధాన పరిశ్రమలతో పాటు, వాటికి అవసరమైన అనుబంధ పరిశ్రమలు, విడిభాగాల తయారీ యూనిట్లు ఏర్పాటవుతాయని, తద్వారా పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) నిర్మితమవుతుందని అన్నారు.

"రాష్ట్రానికి ఇప్పటివరకు రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యప్రణాళికలో మార్పులు తెచ్చి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందిస్తామన్నారు.ః

### సోషల్ మీడియా ఫేక్ కంటెంట్‌పై అప్రమత్తత అవసరం

సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే తప్పుడు సమాచారం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని లోకేష్ హెచ్చరించారు. డీఎస్సీ విషయంలో ప్రతిపక్ష నేత నిరాధార ఆరోపణలు చేసి లక్షలాది మంది యువతను ఆందోళనకు గురిచేశారని విమర్శించారు. "మేం పారదర్శకంగా 150 రోజుల్లో డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేశాం. సోషల్ మీడియాలో వచ్చే సమాచారాన్ని గుడ్డిగా నమ్మకుండా, వాస్తవాలను సరిచూసుకోవాలి," అని ఆయన యువతకు హితవు పలికారు.

# కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చింది

తెలంగాణ రాష్ట్రంలోని కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్ సిటీ రైళ్లను తయారు చేస్తుందని అన్నారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై ఆయన కీలక సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇక్కడ తయారయ్యే రైళ్లను దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయని అన్నారు. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయని అన్నారు.గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైళ్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ రైళ్లలో రీజనరేటివ్ బ్రేకింగ్ ఉంటుందని అన్నారు. రైలు బ్రేకులు వేసినప్పుడు ఉత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే ఆధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నామని అన్నారు.

# ఎకరం రూ.237 కోట్లు..
# రాయదుర్గంలో రికార్డు ధర

- మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో టీజీఐఐసీ భూముల వేలానికి అనూహ్య స్పందన లభించింది.ఈ వేలంలో భూమిని గౌర వెంచర్స్ దక్కించుకుంది. గత సంవత్సరం అక్టోబర్ నెలలో ఇదే ప్రాంతంలో ఎకరం ధర రూ.177 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఆరోజు 7 ఎకరాలకు రూ.1,357.59 కోట్లు వచ్చింది.టీజీఐఐసీ వేలం వేసే భూములు మంచి డిమాండ్ ఉంటోంది. సర్వే నెంబర్ 83/1లోని ప్లాట్ 1ఏ, 1ఎఫ్‌లోని 6.29 ఎకరాలు, ప్లాట్ నెంబర్ పీ4లోని 5.09 ఎకరాలు సహా మొత్తం 11.38 ఎకరాల భూమి వేలానికి నోటిఫికేషన్ వచ్చింది. ఎకరాకు రూ.139 కోట్ల ధరను నిర్ధారించారు. ఈ వేలం ద్వారా రూ.2 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని టీజీఐఐసీ అంచనా వేస్తోంది. ప్లాట్ నెంబర్ పీ4లోని భూములకు జూన్ 1న ఆన్ లైన్ లో వేలం నిర్వహించనున్నారు.

# సీఎం పదవికి రాజీనామా చేశాను...

- మొదటి పేజి తరువాయి

లోక్‌భవన్‌కు వెళ్లిన ఆయన, తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కార్యాలయంలో అందజేశారు. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో, ఆయన ప్రత్యేక కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని సమర్పించినట్లు సిద్ధరామయ్య స్వయంగా వెల్లడించారు. అనంతరం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్ఠానం సూచనల మేరకే తాను రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సిద్ధరామయ్య కొంత భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. 2006లో కాంగ్రెస్ పార్టీలో చేరానని, అప్పటి నుంచి పార్టీ తనను ఎంతో ఆదరించిందని గుర్తుచేసుకున్నారు. మంత్రిగా, రెండుసార్లు సీఎంగా, ప్రతిపక్ష నేతగా తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని తెలిపారు. ఏడు కోట్ల కన్నడ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కడం అదృష్టమన్నారు. తాను ముఖ్యమంత్రి అవుతానని కలలో కూడా అనుకోలేదని సిద్ధరామయ్య అన్నారు. తన కుటుంబంలో ఎవరికీ రాజకీయ నేపథ్యం లేదని, తాను గ్రామీణ జీవితం నుంచి వచ్చానని, పొరపాటున రాజకీయాల్లోకి అడుగుపెట్టానని వ్యాఖ్యానించారు.తన రాజకీయ జీవితంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ, ముఖ్యంగా తనకు సీఎం అయ్యే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రిగా మేనిఫెస్టోలో పేర్కొన్న

హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించానని చెప్పారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని తాను బలంగా నమ్ముతానని, సమాజంలో అసమానతలు తొలగిపోయి అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నదే తన ఆకాంక్ష అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తన రాజీనామాను గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం తనకుందని ఆయన తెలిపారు.

# అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా జగన్ వినలేదు

- మొదటి పేజి తరువాయి

24 నెలల కూటమి పాలనలో రాష్ట్రానికి రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు. పేదలకు రూ. 5కే కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఎత్తివేయొద్దని అసెంబ్లీ సాక్షిగా చెప్పినా.. ఆనాడు జగన్ వినిపించుకోలేదని అచ్చెన్న విమర్శించారు. అన్న క్యాంటీన్లను తొలగించారని దుయ్యబట్టారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానులు అన్నారని విమర్శించారు. మూడు ప్రాంతాల్లోనూ ఎన్నికల్లో జగన్ కు ఎదురుదెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు.

2014–19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఏపీలో ఎంతో అభివృద్ధి జరిగిందని... కానీ దాన్ని మనం చెప్పుకోలేదని అచ్చెన్న అన్నారు. అదే సమయంలో జగన్ చెప్పిన అబద్ధాలను ప్రజలు నమ్మడంతో 2019లో టీడీపీకి నష్టం జరిగిందని చెప్పారు. ఈసారి ప్రజలకు అలాంటి ఛాన్స్ ఇవ్వొద్దని... మన ప్రభుత్వం చేసిన మంచి పనులను, అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని చైతన్యపరచాలని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాకుండా పాతిపెడదామని చెప్పారు.

# న్యాయవ్యవస్థలోనూ అవినీతి ఉంది

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా న్యాయవ్యవస్థపై కోర్టు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

న్యాయమూర్తులను పవిత్ర గోవులుగా భావించకూడదు.. న్యాయవ్యవస్థలో అవినీతి ఉందనేది పచ్చి నిజం అంటూ జస్టిస్ జి.ఆర్. స్వామినాథన్, జస్టిస్ వి. లక్ష్మీనారాయణన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. గతంలోనూ, ఇప్పుడు కూడా అవినీతిపరులైన న్యాయమూర్తులు ఉన్నారని.. తమకు కూడా అటువంటి ఉదంతాలు తారసపడ్డాయని న్యాయస్థానం అంగీకరించింది. అయితే అలాంటి వారిని మద్రాస్ హైకోర్టు ఫుల్ కోర్ట్ క్రమం తప్పకుండా పదవి నుండి తొలగిస్తూ, నిరంతర నిఘా ఉంచుతోందని స్పష్టం చేసింది. అంతేకాదు, న్యాయవాదుల సంఘంలోని కొందరి సహకారం లేకుండా ఈ అవినీతి జరగదని కోర్టు అభిప్రాయపడింది.కళాత్మక స్వేచ్ఛ గురించి ప్రస్తావిస్తూ.. సామాన్య ప్రజల నిర్మొహమాటమైన విమర్శలను సైతం గౌరవప్రదంగా ఎదుర్కొనేలా న్యాయవ్యవస్థ ఉండాలని ధర్మాసనం తెలిపింది. సినిమాలో ఒక కల్పిత కోర్టులోని పాత్రలను అవినీతిపరులుగా చూపించినంత మాత్రాన, అది మొత్తం వ్యవస్థను కించపరిచినట్లు కాదని స్పష్టం చేసింది.తమిళ సినిమాల్లో విషయాలను కాస్త నాటకీయంగా, అతిశయోక్తిగా చూపించడం సర్వసాధారణమని.. అది ఒక కళాకారుడి భావప్రకటనా స్వేచ్ఛ కిందకే వస్తుందని కోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పౌరులకు తమ అభిప్రాయాలను మాటలు, రాతలు లేదా చిత్రాల ద్వారా వ్యక్తపరిచే హక్కు ఉందని గుర్తు చేసింది.చివరగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఖీజ) ఇప్పటికే ఈ సినిమాకు అనుమతి ఇచ్చిందని.. కాబట్టి సృజనాత్మకతను అణచివేసేలా సినిమాను నిషేధించడానికి లేదా నియంత్రించడానికి ఎలాంటి ఆధారం లేదని చెబుతూ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

# మహానాడు సంచలన రికార్డు సృష్టించింది

- మొదటి పేజి తరువాయి

చేయించుకున్నారని తెలిపారు. మహానాడులో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

పార్టీలో ఎప్పటికప్పుడు సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని లోకేశ్ అన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచే ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. సిద్ధాంత పరంగానే తాము సంస్కరణలు తీసుకొస్తున్నామని... ఎన్నికల కోసం కాదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి నుంచే మహిళా నాయకత్వాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. జెన్ జీ యువత ఏం ఆశిస్తుందో ఆలోచించి దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ సిద్ధంగా ఉందని లోకేశ్ తెలిపారు. జగన్ మాదిరి తాము ఏకపక్షంగా ఏకగ్రీవాలు చేసుకోబోమని చెప్పారు. టీడీపీ ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు సాగుతుందని అన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల పేపర్లను లాక్కుని ఎలాంటి అరాచకాలకు పాల్పడ్డారో అందరం చూశామని చెప్పారు. డీఎస్సీపై జగన్ వేయించిన కేసులన్నింటినీ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.

జగన్ తన కుటుంబ చరిత్రను తానే తవ్వి తీయించారని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాజారెడ్డి అరాచకాలు, బెరైటీస్ గనుల కోసం చేసిన హత్యలు అన్నింటినీ ప్రజలకు తెలియజేసిన ఘనత జగన్ దేనని అన్నారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా 'ధర్మచక్రం' చిత్ర ఆడియో ఆవిష్కరణ...దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి..



విజయవాడ, పెన్ పవర్, మే, 28, ప్రస్తుత సమాజంలో ఓటు విలువను గుర్తుచేస్తూ, పూర్తి రాజకీయ నేపథ్యంలో సామాజిక సందేశంతో రూపొందుతున్న 'ధర్మచక్రం' చిత్ర ఆడియోను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి విజయవాడలోని తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. వి.ఆర్.పి క్రియేషన్స్, సౌత్ ఇండియన్ ఫిలిం ఫెడరేషన్ అండ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (షిఫ్ఫా ) సంయుక్త నిర్మాణంలో, ప్రముఖ దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి ల్యాప్‌టాప్‌లో డిజిటల్ విధానం ద్వారా చిత్ర ఆడియోను లాంచ్ చేసి, పాటలను ఆలకించారు. అనంతరం చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేస్తూ మంత్రి మాట్లాడారు. సమాజంలో చైతన్యాన్ని రగిల్చే కథాంశాలతో, నైతిక విలువలను పెంపొందించే విధంగా వచ్చే చిత్రాలను ప్రేక్షకులు ఎల్లప్పుడూ ఆదరిస్తారని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో ఓటు అనేది అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అలాంటి మంచి ఇతివృత్తాన్ని ఎంచుకుని నిర్మించిన 'ధర్మచక్రం' సినిమా పెద్ద విజయం సాధించాలని, చిత్ర యూనిట్ మొత్తానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దర్శక-నిర్మాత వెంకటరమణ పసుపులేటి మాట్లాడుతూ.. "నోటు రుచి మరిగిన వారికి పదవులిస్తే సామాన్యుడి ఓటు విలువ ఎలా పడిపోతుంది, దానివల్ల సమాజం ఎలాంటి పరిణామాలను ఎదుర్కొంటుంది అనే ప్రధానాంశాన్ని బేస్ చేసుకుని, ఏపీ రాజకీయాల నేపథ్యంలో ఈ పొలిటికల్ థ్రిల్లర్ చిత్రాన్ని తెరకెక్కించాం. ఎక్కడా రాజీ పడకుండా, ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసేలా కథ, కథనాలు ఉంటాయి. బిజీ షెడ్యూల్‌లోనూ మా విజ్ఞప్తిని మన్నించి, చిత్ర ఆడియోను విడుదల చేసిన మంత్రి కొలుసు పార్థసారథి కి ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ చిత్రానికి రాజకిరణ్ అద్భుతమైన వైవిధ్యభరితమైన సంగీతాన్ని అందించారని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా పాటలు కుదిరాయని దర్శక-నిర్మాతలు పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు ముగించుకుని విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, డా కొప్పుల అశోక్ షిఫ్ఫా ప్రధాన కార్యదర్శి కొండి శెట్టి సురేష్ బాబు ఇ బాలు అసోసియేషన్ ప్రతినిధులు మరియు పలువురు ముఖ్య నాయకులు, ప్రముఖులు ఉన్నారు.

## ఎన్టీఆర్ కీర్తిప్రతిష్టలు అజరామరం..
### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..



విజయవాడ, పెన్ పవర్, మే, 28, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) కీర్తిప్రతిష్టలు అజరామరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, సమాజ సేవకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలుగు జాతి గర్వపడే విధంగా ఎన్టీఆర్ అమలుచేసిన విప్లవాత్మక పరిపాలనా సంస్కరణలు ప్రతిఒక్కరికీ స్ఫూర్తిదాయకమని.. పరిపాలనను ప్రజలకు చేరువచేయాలనే ఉద్దేశంతో సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమష్టిగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేద్దామన్నారు. గౌరవ ప్రధాని, గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర -- వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు...

## ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా..
### ఎన్టీఆర్ జయంతి తెలుగువారికి పండుగ రోజు..





బెల్లంకొండ మే 28 పెన్ పవర్ బెల్లంకొండ గ్రామంలో సినిమా థియేటర్లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ .దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తమని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు డేగల ప్రభాకర్ , రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వెన్నా సాంబశివరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ గ్రామ మాజీ సర్పంచ్ సముద్రం మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డి బిసి సెల్ అధ్యక్షులు గంగాధర్ రావు మండల పార్టీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు నాగమణి బాయ్ పెదకూరపాడు ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతరావు నాయక్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రెండో రోజు తో ముగిసిన పసుపు పండగ
### కార్యకర్తల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
### గ్రామ స్థాయిల నుండి కార్యకర్తలు ఐక్యతతో పని చేయాలి



బెల్లంకొండ మే 28 పెన్ పవర్ మండలంలో ఏర్పాటు చేసిన మహానాడు కార్యక్రమంలో రెండో రోజు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నాయకులు అందరూ కలిసి ముందుకు నడవాలని కార్యకర్తల సమస్యలను పరిష్కరించి వారిలో ఉత్సాహం నింపాలని అన్నారు రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధం అవ్వాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లో విస్తారంగా ప్రచారం చేసి ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని వంద రోజులు 100 గ్రామాల్లో పర్యటనలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఆనాడు డిజిటల్ మీటింగ్ కు పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలిపారు అనంతరం కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడు సీఎం చంద్రబాబు ప్రసంగా వీక్షించారు ఈ కార్యక్రమంలోకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు డేగల ప్రభాకర్ గారు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వెన్నా సాంబశివరెడ్డి గారు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ బెల్లంకొండ గ్రామ మాజీ సర్పంచ్ సముద్రం మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామరెడ్డి బిసి సెల్ అధ్యక్షులు గంగాధర్ రావు మండల పార్టీ అధ్యక్షులు, అక్కల వెంకటరామిరెడ్డి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి...





గుంటూరు, పెన్ పవర్, మే, 28, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 12 క్లస్టర్ పరిధిలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు రెండో రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన అన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహావిష్కరణ మరియు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి విగ్రహాన్ని ఆవిష్కరించి ఎన్టీఆర్ కి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు స్వయంగా తినిపిస్తూ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం రాజకీయ సభ మాత్రమే కాకుండా తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలే తెలుగుదేశం పార్టీకి మార్గదర్శకమని, పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ అధినేత మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చిందని, ఈసారి మహానాడు "స్త్రీశక్తి" థీమ్ అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తున్నామని, మహానాడు సందర్భంగా పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేసి గ్రామస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువత రాజకీయాల్లోకి వచ్చి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచిస్తూ, ఎన్టీఆర్ చూపిన ఆత్మగౌరవ మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

## అజాది కా అమృత్ మహోత్సవం...
### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్...




గుంటూరు, పెన్ పవర్, మే, 28, భారతీయా జనతా యువమోర్చ గుంటూరు జిల్లా అధ్యక్షులు తుంగ యస్వంత్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి కార్యాలయం లో అజాది కా అమృత్ మహోత్సవం లో భాగంగా చరిత్ర లో సమాధి చేయబడ్డ జాతీయవాది స్వాతంత సమర యోధులు వినాయక దామోదర్ సావర్కర్ 143 జయంతి కార్యక్రమం నిర్వహించి వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది దీనికి ముఖ్య అతిధిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు మాట్లాడుతూ సావర్కర్ గారి స్వాతంత్ర పోరాటానికి గాను ఆయనకు బ్రిటిష్ వారు వేసిన జీవిత ఖైదు గురించి అండమాన్ జైల్లో లో 11 సంవత్సరాలు అయన అనుభవించిన దారుణమైన కారాగారా శిక్ష గురించి వివరించడం జరిగింది. ఇంకో అతిధి జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కొత్తూరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలు గురించి నేటితరం తెలుసుకొని స్ఫూర్తి పొందాలి అని చెప్పారు.ఇంకో అతిధి సరస్వతి విద్యా పీఠం గుంటూరు విభాఘ్ పెద్దలు వనమా పూర్ణ చంద్రరావు మాట్లాడుతు సావర్కర్ దేశానికీ చేసిన సేవలకి గుంటూరు జిన్నా టవర్ నుండి బస్టాండ్ వరకు ఉన్న రోడ్ ని వీర్ సావర్కర్ రోడ్ గా గతం లోనే నామకరణం చేశారు కాని ఆచరణలో అ పేరు వాడట్లేదు ఇక నుండి అయినా ప్రభుత్వం చొరవ తీసుకుని మళ్ళీ అ రోడ్ కి సావర్కర్ రోడ్ గా వాడుకలో కి తేవాలి అని కొరారు. బి జె వై ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాయితి ప్రదీప్ మాట్లాడుతూ బాల్ గంగాధర్ తిలక్ స్ఫూర్తితో వీర్ సావర్కర్ యుక్త వయసు నుండి స్వతంత్ర పోరాటం లో పాల్గొన్నారని, శివాజి స్కాలర్ షిప్ తో బారిష్టర్ విద్య కోసం లండన్ వెళ్లి అక్కడ కూడా స్వతంత్రం కోసం పోరాటం చేశారని, ఈ పోరాటం లండన్ లో ఉధృతం అవుతుండటంతో అకారణంగా అక్కడి నుంచి తిరిగి భారత దేశానికి తీసుకువచ్చి అండమాన్ సెల్యులర్ జైల్ లో నిర్భందించారని, జైలు నుండి విడుదలైన తరువాత హిందూ మహాసభను విస్తృతపరిచి జాతీయ వాదుల ఐక్యత కోసం పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి చల్ల కౌశిక్ బీజేవైఎం జిల్లా కమిటీ సభ్యులు రామిశెట్టి గోపి, గణ, రాజా, సురేంద్ర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ శీఎషి మోర్చా అధ్యక్షులు తురగా రామారావు ఎస్ టి మోర్చా అధ్యక్షులు కొర్ర శ్రీను నాయక్ ఎస్ సి మోర్చా అధ్యక్షులు దార అంబేద్కర్ మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎస్ కె సాంబశివరావు ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి గట్టుపల్లి అబ్రహం తదితరులు పాల్గొన్నారు

## తీరనున్న రైతన్నల దీర్ఘకాలిక సమస్య



పెడన, మే 28, పెన్ పవర్ ప్రతినిధి నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం ముకోల్లు గ్రామంలో ఏళ్ల తరబడి నిరుత్సాహం ఎదురుచూస్తున్న రైతులు సమస్య త్వరలోనే చేరునుంది. అదే గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములకు చెందిన డొంక గతంలో అన్యక్రాంతమయ్యింది. ఈ నేపథ్యంలో ఇదే దారి మీదుగా 150 నుంచి 160 ఎకరాలు విస్తీర్ణంలో వ్యవసాయం సాగు అవుతుంది. అయితే దిగువ రైతులు ధాన్యం ఎరువులు పురుగు మందులు కూలీలు చేరాలంటే గట్లపైన నడవాల్సింది. ఈ విషయంపై రైతన్నలు ఇటీవల జరిగిన స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు విన్నవించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఇది రైతన్నల ప్రభుత్వం అని ఎలాంటి సమస్యలైనా తీర్చేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందని భరోసా ఇచ్చారు ఈ నేపథ్యంలో గతంలో అన్యకాంతమైన దేవతాయ ధర్మదాయ శాఖ భూముల డొంకను పునరావృతం చేశారు. దీనిపై రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సంబంధిత భూముల ఈవో ఉదయగిరి జయశ్రీహా గురువారం పరిశీలించారు. రైతులకు ఉపయోగపడే విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఇది కేవలం ఆక్రమణ కాదని దాదాపు 100 మంది రైతులకు ఉపయోగపడేధని ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్తామన్నారు.

# తెలుగుదేశం పుట్టుకతో రాజకీయ, సామాజిక విప్లవానికి బీజం : ప్రత్తిపాటి

**ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వ పోరాటపటిమే టీడీపీని ధృడపరిచింది.**
**యంగ్ లీడర్ లోకేశ్ నిర్ణయం జాతీయ రాజకీయాలకే మార్గదర్శిగా నిలుస్తుంది**
**పార్టీలో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే రాష్ట్రానికి, ప్రజలకే మేలు**
**ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాలు, మహానాడులో పాల్గొన్న ప్రత్తిపాటి**




చిలకలూరిపేట , పెన్ పవర్, మే 28 : చిలకలూరిపేట : తెలుగుదేశం పుట్టుకతో భారత రాజకీయచరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైందని, సామాజిక, రాజకీయ విప్లవానికి బీజం పడిందని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. టీడీపీని లేకుండా చేస్తామని విర్రవీగిన వారే నేడు లేకుండా పోయారన్నారు. ఎన్టీఆర్ జయంతి, మహానాడు రెండోరోజు సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, తర్వాత చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాలు, పట్టణ పరిధిలోని టీడీపీ క్లస్టర్లను పరిశీలించి, అటెండెన్స్ ను పరిశీలించారు. సీనియర్ నాయకులతో మాట్లాడి, మహానాడు నిర్వహణ తీరు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం మహానాడులో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. నాదెండ్ల లింగారావుపాలెం, సందెపూడి, సాతులూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి, పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చివరగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు లో ముగింపు వేడుకలలో మహిళలు తెలుగుదేశం పార్టీ పాటలకు నృత్యాలు చేసి ఆనంద్ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

ఎన్టీఆర్ చేతిచలవ, చంద్రబాబు నాయకత్వబలం, పోరాటపటిమే పార్టీని ధృడపరిచింది

పార్టీని ఎంత అణచివేయాలని ప్రయత్నిస్తే అంతగా పైకి లేచిందని, అందుకు కారణం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతి చలవ, చంద్రబాబు నాయకత్వ, పోరాట పటిమేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆయన పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని, దానివల్లే పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చూసిందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, పార్టీ తట్టుకొని ఒక ధృడమైన రాజకీయ శిఖరంలా నిలిచిందన్నారు.

లోకేశ్ నిర్ణయం..జాతీయ రాజకీయాలకే దిక్సూచి

పార్టీలో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్న మంత్రి లోకేశ్ నిర్ణయం, ఆ దిశగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన కృషిని ప్రతి ఒక్కరూ అభినందించి తీరాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. లోకేశ్ నిర్ణయాన్ని భవిష్యత్ లో జాతీయ రాజకీయపార్టీలు అనుసరిస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మహిళల నాయకత్వం రాష్ట్రానికి, ప్రజలకు మంచి ఫలితాలే అందిస్తుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. మూడురోజుల మహానాడు పండగను దేశ ఆర్థిక భద్రతా దృష్ట్యా, రెండు రోజులకు కుదించి, అదికూడా హైబ్రిడ్ మోడ్ లో నిర్వహిస్తున్నామని, ప్రత్యక్ష మహానాడు కంటే దీనికే ప్రజల నుంచి ఎక్కువ స్పందన వచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు (29న) నిర్వహించే ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని కంటి సంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్ లో ప్రారంభమయ్యే కంటి వైద్య శిబిరం సాయంత్రం వరకు జరుగుతుందన్నారు.

శిబిరానికి వచ్చే వారిని పరిశీలించి, అవసరమైనవారికి వెంటనే శస్త్రచికిత్సలు కూడా చేస్తారని ఆయన చెప్పారు. శిబిరానికి వచ్చేవారికి భోజనం కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులకు ప్రత్యేక వైద్యసేవలు ఏర్పాటుచేసినట్టు ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మాజీ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ, కందుల రమణ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గంగా శ్రీనివాసరావు, గంజి శ్రీనివాసరావు, కోడె హనుమంతరావు, జయ ప్రసాద్, మద్దినేని శివరామకృష్ణ, మరియు టీడీపీ ముఖ్య నాయకులు, వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , పట్టణ, మండల నాయకులు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామికవాడల అభివృద్ధి..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..

విజయవాడ, పెన్ పవర్, మే, 28, స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనగా రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోందని.. పెట్టుబడులను, పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి జిల్లాలో ప్రైవేటు రంగంలోనూ పారిశ్రామిక వాడల అభివృద్ధికి చొరవచూపుతున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పారిశ్రామిక వృద్ధిని పరుగులు పెట్టించేందుకు వీలుగా పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించేందుకు జాయింట్ వెంచర్ విధానంలో ప్రభుత్వం.. ప్రైవేటు భూయజమానులతో కలిసి ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారమిక్కడ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కొత్త చొరవ భూయజమానులకు గొప్ప అవకాశమన్నారు. వనరులు, అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులేస్తోందని.. పెద్దఎత్తున ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఉపయోగించుకుని ప్రైవేట్ రంగంలోని భూ యజమానులతో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి ప్రభుత్వం డెవలపర్‌గా వ్యవహరించి, ఆ భూమిలో పరిశ్రమలకు అవసరమైన అన్నిమౌలిక వసతులు కల్పించి పారిశ్రామిక పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్కును ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు.



ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేసిన పారిశ్రామిక పార్కులకు అదనంగా అందుబాటులోకి వచ్చే కొత్త జాయింట్ వెంచర్ పారిశ్రామిక పార్కులు నవతరం, యువ పారిశ్రామికవేత్తలకు గొప్ప వరమని.. ఈ ప్రయత్నం భూయజమానులకు కూడా మంచి అవకాశమన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన భూయజమానులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్వెస్టర్ డెస్క్ ఇన్‌ఛార్జ్ అధికారి, జిల్లాపరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ (98857 29555)ను వ్యక్తిగతంగా లేదా ఫోన్‌ద్వారా సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు...

# ఎన్టీఆర్ అంటే పేద ప్రజలకు భరోసా

## కార్యకర్తల్లో జోష్ నింపిన జూలకంటి బ్రహ్మానంద రెడ్డి
## ప్రతి కార్యకర్త ఐక్యతతో పని చేయాలి

పెన్ పవర్ కారంపూడి మే 28:-– తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పేద ప్రజల పెన్నిధి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం అన్న ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా టీడీపీ శ్రేణులు స్థానిక కారంపూడి, ఒప్పిచర్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీగా తరలివచ్చిన కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, జోష్ నింపారు. మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అనేక సంస్కరణ ద్వారా సంక్షేమాన్ని పరుగులు పెట్టించి, దేశానికి ఆదర్శంగా



నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సినీ రంగంలోనే కాక, రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసుకుని, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన ఆశయాలున్న వ్యక్తి రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటినేనివారి పాలెం వృద్ధాశ్రమంలో అన్నదానం

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 28 : చిలకలూరిపేట: మండలంలోని కోమిటినేనివారి పాలెంలో సిస్టర్ జ్యోతి, సిస్టర్ లవీనా ఆధ్వర్యంలో నడపబడుతున్న వికాస్ ఇండియా కేర్ హోం నందు ఈరోజు వృద్ధులకు, వికలాంగులకు బిరుదు నాగరత్నమ్మ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని వృద్ధులకు వికలాంగులకు అన్నదానం మరియు కాస్మోటిక్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త మరియు న్యాయవాది మాదాసు భాను ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ బిరుదు నాగరత్నమ్మ వర్ధంతిని వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమంలో నిర్వహించటం అభినందనీయమని అన్నారు, వృద్ధులకు వికలాంగులకు సేవ చేస్తున్న వికాస్ ఇండియా కేర్ హోం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు జోజి బాబు, బిరుదు




ఇశ్రాయేలు, బీరది ఇరుమియా, బంగారుపాలెం ఎం ఈ ఓ పులి నాగేశ్వరావు, బిరుదు నాగేశ్వరావు పోలీస్ కానిస్టేబుల్, బిరుదు ధ్యాన్చంద్, కడియం లావణ్య మనవలు, మనవరాండ్రు పాల్గొన్నారు.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# ఓ యుగ పురుషుడు కారణ జన్ముడు. ఎన్టీఆర్...తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య..



గుంటూరు, పెన్ పవర్, మే, 28, ఈరోజు క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల మేని అన్న పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఎన్టీఆర్ 103వ జయంతి కార్యక్రమం సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ ఓ యుగ పురుషుడు కారణ జనడు సినీరంగంలో ముందు తరాలకు గుర్తుండేలా శ్రీ కృష్ణుడు శ్రీ రాముడు పలు దేవతల పాత్రలతో ప్రజల మనస్సుల్లో దేవుడు గా స్థానం ఆంధ్రుల ఆత్మ గౌరవం కోసం రాజకీయ పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో సంచలనం. తెలుగుదేశం పార్టీ పెట్టి 9 నెలలు అధికారంలోకి వచ్చిన ఘనత నందమూరి తారక రామారావు గారిది నేషనల్ ఫ్రంట్ రాజకీయాల్లో ఎన్టీఆర్ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర యావత్ దేశంలో ఎక్కడ లేని విధంగా పేద వారికి కేజీ రెండు రూపాయల కే కిలో బియ్యం పదకంతో ఆహార భద్రత రైతాంగం కోసం భూమి శిస్తు రద్దు.50 రూపాయలకే హార్స్ పవర్ కరెంట్.ఆడవాళ్లకు ఆస్తిలో హక్కు మహిళల కోసం పద్మావతి యూనివర్సిటీ స్థాపన. గురుకుల విద్యా విధానం ప్రారంభించి ప్రజల కు అందుబాటులోకి పాలన ఉండేందుకు మండల వ్యవస్థ. తెలంగాణలో కరణం వ్యవస్థ రద్దుఎన్టీఆర్ ఓ సోషల్ రిఫార్మర్ సోషల్ ఇంజినీర్ ప్రజల గుండె చప్పుడు తెలిసిన హ్యూమనిస్ట్ అధికారం లో ఉండి పేదల కోసం ఆలోచించే కమ్యునిస్టల సూర్య చంద్రులు ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర అజరామరం ఆ మహనీయుని 103 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తూన తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు

# నియోజకవర్గ పరిధిలో ఘనంగా 2వ రోజు మహానాడు -ఘనంగాఎన్టీఆర్ జన్మదిన వేడుకలు




భట్టిప్రోలు పెన్ పవర్ (మే, 28) వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు ఆదేశాల మేరకు వేమూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లలో మహానాడు--2026 కార్యక్రమాలను డిజిటల్/హైబ్రిడ్ విధానంలో అత్యంత ఘనంగా గురువారం ప్రారంభ మయ్యాయి ప్రతి క్లస్టర్‌లో పండుగ వాతావరణం నెలకొని, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు,యువత మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు,వెల్లటూరు గ్రామాలలో రెండవ రోజు మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలు లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా క్లస్టర్ బాధ్యతల నేపథ్యంలో ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. వెల్లటూరు క్లస్టర్ ప్రతినిధి మోటూరు పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అక్కడ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పార్టీ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో ప్రతి క్లస్టర్ ప్రాంతం పసుపుమయంగా మారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం నుండి ప్రత్యక్ష ప్రసారమైన మహానాడు కార్యక్రమాలను ఆయా క్లస్టర్లలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ప్రజలు ఆసక్తిగా వీక్షించారు.పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ల ప్రసంగాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సాంకేతికతను వినియోగిస్తూ హైబ్రిడ్ విధానంలో మహానాడు నిర్వహించడం దేశ రాజకీయ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమంగా పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు.

క్లస్టర్ -- 1
వలివేరు గ్రామం-- ఈమని కళ్యాణ మండపం
క్లస్టర్ -- 2
చుండూరు గ్రామం-- వాసవి కళ్యాణ మండపం
క్లస్టర్--3 అమృతలూరు గ్రామం --ఆర్యవైశ్య కళ్యాణ మండపం
క్లస్టర్--4
గోవాడ గ్రామం-- ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్
క్లస్టర్--5
వేమూరు గ్రామం--లక్ష్మి పద్మావతి కళ్యాణ మండపం
క్లస్టర్--6
పెరవలి గ్రామం--టిటిడి కళ్యాణ మండపం
క్లస్టర్--7కొల్లూరు గ్రామం--ఎంప్లాయిస్ రీ క్రియేషన్ హోమ్
క్లస్టర్ --8
కొల్లూరు గ్రామం-- కాకతీయ కళ్యాణ మండపం
క్లస్టర్--9
వెల్లటూరు గ్రామం -- సిద్ది గణపతి కళ్యాణ మండపం
క్లస్టర్ --10
భట్టిప్రోలు గ్రామం--వి కన్వెన్షన్ హాల్

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కార్యకర్తలను ప్రత్యక్షంగా డిజిటల్ వేదిక ద్వారా అనుసంధానం చేస్తూ నిర్వహిస్తున్న ఈ మహానాడు కార్యక్రమం పార్టీ సాంకేతిక సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,848 క్లస్టర్లలో మహానాడు నిర్వహించడం ద్వారా తెలుగుదేశం పార్టీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్నారు. పార్టీ భావజాలాన్ని ప్రతి కార్యకర్తకు చేరవేసే విధంగా రూపొందించిన ఈ హైబ్రిడ్ విధానం భవిష్యత్ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

ఈ యేడాది మహానాడులో “స్త్రీశక్తి” ప్రధాన అంశంగా చర్చలు జరగడం విశేషమని,మహిళా సాధికారత,సంక్షేమం, అభివృద్ధిపై పార్టీ కట్టుబాటును ఈ వేదిక ద్వారా స్పష్టంగా తెలియజేస్తోందన్నారు.మహిళల భాగస్వామ్యం గణనీయంగా పెరగడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం,డిజిటల్ పాలన,యువత భవిష్యత్,పార్టీ భవిష్యత్ కార్యాచరణపై జరిగిన చర్చలను కార్యకర్తలు ఎంతో ఆసక్తిగా వీక్షించారు.వేమూరు నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో మహానాడు విజయవంతంగా ముగిశాయి.

# బోగోలు మండలంలో మహానాడు వేడుకలు ఘనంగా వేడుకలు..

## మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..





కావలి, పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్) మే :28 కావలి నియోజకవర్గం బోగోలు మండలం ఎంకే ఫంక్షన్ హాల్‌లో క్లస్టర్ 8, 9లకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు.మహానాడు ప్రాంగణం మొత్తం పసుపు జెండాలు, పార్టీ నాయకుల చిత్రాలతో కళకళలాడింది. కార్యకర్తల నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీకి ఒక చరిత్ర అని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వేదికగా మహానాడు నిలుస్తుందని అన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు.అలాగే బోగోలు మండలం మంగమూరు గ్రామానికి ఎంపీ నిధుల ద్వారా రూ.25 లక్షల వ్యయంతో మంచినీటి సదుపాయం కల్పిస్తామని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించేలా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎంతో కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అలాంటి నాయకుడికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని ఎంపీ కోరారు.అనంతరం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహానాడు కార్యక్రమం పండగ వాతావరణంలో జరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు.మహానాడు అనేది తెలుగుదేశం పార్టీకి కేవలం ఒక సమావేశం మాత్రమే కాదని, పార్టీ ఆవిర్భావ లక్ష్యాలు, ప్రజా సంక్షేమ సిద్ధాంతాలను గుర్తు చేసే మహత్తర వేదిక అని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు.స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు.ప్రజల సంక్షేమమే టిడిపి ప్రధాన సిద్ధాంతమని, పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధే పార్టీ లక్ష్యమని అన్నారు. మహానాడు ద్వారా పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే దిశగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాలుగా బిట్రగుంట రైల్వే గేటు సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు శనివారం అధికారులను తీసుకువచ్చి చర్యలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.. టిడిపి కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అలాగే అల్లూరు రోడ్డుకు సంబంధించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు మాలపాటి నాగేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి చిలక పార్టీ వెంకటేశ్వర్లు, లేలపల్లి సుధీర్ కుమార్ తెలుగు యువత అధ్యక్షులు అన్నంగి ఆదిశేషయ్య ఐటిడీపీ అధ్యక్షులు గోచిపాతల సంజయ్, క్లస్టర్ ఇంచార్జిలు, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన బక్రీద్.



భట్టిప్రోలు, పెన్ పవర్( మే 28 ) త్యాగం,సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండల పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పట్టిక రోడ్డు, అద్దె పల్లి, ఐలవరం, వేమవరం, పల్లి కోన, వెల్లటూరు తదితర గ్రామాల మసీదుల వద్దకు ముస్లిం సోదరులు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఊరేగింపుగా

గ్రామాల సమీపంలో ఉన్న ఈద్గా ల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం(అ.స)వారి స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం,సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని,అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు,సుఖ శాంతులుతో జీవించాలని ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ బక్రీద్ ప్రార్థన నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రసంగాలు చేశారు.

# సీనియర్ టిడిపి కార్యకర్తకు సత్కారం

భట్టిప్రోలు, పెన్ పవర్ (మే, 28) తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కుంచే వెంకటేశ్వరరావుకు మహానాడు వేదికగా ఘన సత్కారం నిర్వహించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో, వేమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ఏపీ బట్రాజు కార్పొరేషన్ చైర్మన్ ఎస్ రాజు నేతృత్వంలో వెంకటేశ్వరరావు ను శాలువాతో,బొకేలతో సత్కరించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ 1982 పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఒడుదుడుకులు లేకుండా పార్టీకి నిబద్ధతతో పని చేస్తున్న వెంకటేశ్వర రావు ను పార్టీ పరంగా,మహానాడు వేదికగా సత్కరించడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐలవరం గోపాల్,య డ్ల జయసీల రావు,డొక్కు శ్రీనివాసరావు లు తదితరులు పాల్గొన్నారు.




# వేసవిలో త్రాగునీటికి కటకట



పెళ్లకూరు,పెన్ పవర్, మే 28 మండలంలోని అక్కగారిపేట గ్రామంలో గత వారం రోజుల నుండి త్రాగునీటికి సమస్య ఏర్పడింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామంలో ఎక్కడ కూడ త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేసిన మండలంలో ఉన్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.ఇప్పుడున్న వేసవిలో నీరు అవసరము ఉందని ప్రతి ఒక్కరికి తెసలిన అధికారులు మాత్రం నిమ్మకునీరేత్తి నట్లు వ్యవహారిస్తున్నారు.పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసిన ఈరోజు రేపు అంటూ వారం రోజులుగా కాలయాపన చేస్తున్నారు.దీంతో గ్రామంలో ఉన్న ప్రజలు నీటిని కొనుక్కుంటూ జీవనం సాగిస్తున్నారు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు త్రాగునీటి సమస్యను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డ్రైనేజీని శుభ్రం చేయండి మహాప్రభో

(ప్రొద్దుటూరు అర్బన్ ): పెన్ పవర్ మే 28. డ్రైనేజీని శుభ్రం చేయండి మహాప్రభో అని ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. నెల 22 వ తేదీ నుండి 28 వ తేది వరకు ఎపి ప్రభుత్వం ఆపరేషన్ క్లీన్ స్వీప్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీదులు, పారిశుద్ధ్య లోపాలు, మున్సిపల్ సర్వేలో గుర్తించిన రెడ్ అండ్ ఎల్లో స్పాట్లను ఎక్కువగా చెత్త పేరుకు పోయే ప్రాంతాలు, డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం వంటి అంశాలను ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో చేర్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పొద్దుటూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ మొదలుకొని తహసిల్దార్ ఆఫీస్ వరకు రహదారి ప్రక్కన ఉన్న డ్రైనేజీ కాలువలు మాత్రం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో చేర్చారా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ డ్రైనేజీ కాలువ చెత్తా,చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్ తో నిండిపోయింది. ఆ కాలువను శుభ్రపరచకపోవడం వలన చిన్నపాటి వర్షానికే రోడ్ల మీదికి నీరు వచ్చి వాహనదారులను, పాదచారులను ఇబ్బందులకు గురిచేస్తుంది.

# బుచ్చి లో ఘనంగా నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మే 28. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలని మహానాడులో తీర్మానం చేయడం సంతోషంగా ఉందని టిడిపి నేత దొడ్ల కోదండరామిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో నందమూరి తారకరామారావు అభిమాని గుత్తికొండ వెంకట రమణయ్య ఆధ్వర్యంలో 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దొడ్ల కోదండరామిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి మీడియాతో మాట్లాడారు.. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. సినిమా రాజకీయ రంగంలో రారాజుగా వెలిగి యుగానికి యుగపురుషుడి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉ ందన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చారని చెప్పారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కానుకగా ఇస్తామన్నారు. నందమూరి అభిమాని అయిన గుత్తి కొండయ్య వెంకట రమణయ్య గత 50 సంవత్సరాలుగా ఆయన జయంతి వేడుకలు సొంత ఖర్చుతో చేస్తున్నారన్నారు. నందమూరి తారక రామారావు అభిమానాన్ని చాటి చెబుతున్న గుత్తికొండ వెంకట రమణయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

# బోటు ప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

## - మత్స్యకార కుటుంబాలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ..

కావలి : పెన్ పవర్ ( స్టాఫ్ రిపోర్టర్ ) మే:28 నెల్లూరు జిల్లా,బోగోలు మండలం తాటిచెట్లపాలెం సముద్ర తీరంలో జరిగిన విషాద బోటు ప్రమాదం స్థానికులను కలచివేసింది. బుధవారం తెల్లవారుజామున వేటకు వెళ్లిన మత్స్యకారుల తెప్ప సముద్రంలో బోల్తా పడటంతో అలిచర్ల బంగారుపాలెం గ్రామానికి చెందిన తుపిలి బాలమురళి (55), కోమారి గోవింద్ (44) మృతి చెందారు. వారి మృతదేహాలు పాతపాలెం సమీప తీర ప్రాంతంలో లభ్యమయ్యాయి. మరో ఇద్దరు మత్స్యకారులు పోలిసింగారి గణేష్, పోలిసింగారి రాజా గల్లంతుకాగా, వారి కోసం పోలీసులు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఘటన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వెంటనే కావలి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.



పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం గురువారం అలిచర్ల బంగారుపాలెం మృతుల గ్రామాలకు వెళ్లిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలను పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ సముద్రంలో తెప్ప బోల్తా పడి ఇద్దరు మత్స్యకారులు మృతి చెందడం, మరో ఇద్దరు గల్లంతు కావడం అత్యంత విషాదకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మృతి చెందిన ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తామని ప్రకటించారు. గల్లంతైన మత్స్యకారుల కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,టిడిపి నాయకులు, మత్స్యకారులు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గుర్తుతెలియని వ్యక్తి మృతి.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 28. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదుట ఓ గుర్తు తెలియని వ్యక్తి గురువారం ఉదయం మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో తిరుపతి ఈస్ట్ పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించారు. మృతుడి ఎడమ చేతి పై లోకేష్ శోభ, కుడి చేతి పై శరత్ అనే పేర్లు తెలుగు,ఇంగ్లీషు తమిళ భాషలలో పేర్లు ఉన్నట్లు గుర్తించారు.మృతుడిని ఎవరైనా గుర్తించిన ఎడల తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ను సంప్రదించగలరని పోలీసులు కోరుతున్నారు.

# రోడ్డుప్రమాదంలో చిన్నారి మృతి







పెళ్లకూరు, పెన్ పవర్, మే 28 అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన మండలంలోని చిల్లకూరు జాతీయ రహదారి ఫ్లై ఓవర్ పైన చోటు చేసుకుంది.సమాచారం అందుకున్న ఎస్సై దారం ఆదిలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.పోలీసుల తెలిపిన కథనం మేరకు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదీన్నే గ్రామానికి చెందిన రాజు శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులు తిరుమల దర్శనానికి వెళ్లారు.తిరుగువస్తున్న ప్రయాణంలో మండలంలోని చిల్లకూరు జాతీయ రహదారి ఫ్లై ఓవర్ వద్ద వేగంగా వచ్చి ముందువెళ్తున్న కార్ ను వెనుక భాగంలో డీకొంది.ఈ ప్రమాదంలో జస్వి (4) అనే చిన్నారి అక్కడిక్కడికే ప్రాణాలు కోల్పోయింది.డ్రైవర్ శ్రీనివాసులకు కార్ లో ప్రయాణిస్తున్న ఓ మహిళకు తీవ్రమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్ కు తరలించారు.చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దారం ఆదిలక్ష్మి తెలిపారు.

# అల్లూరులో 12 క్లస్టర్ పరిధిలో అంగరంగ వైభవంగా టీడీపీ మహానాడు కార్యక్రమం..

## – ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





కావలి పెన్ పవర్( స్టాఫ్ రిపోర్టర్ ) మే:28 కావలి నియోజకవర్గం అల్లూరు మండలంలోని డీవీఆర్ గార్డెన్స్‌లో క్లస్టర్-12 కు సంబంధించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు బీద గిరిధర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కావలి నియోజకవర్గ పరిశీలకులు జయంతి బాబు, బీద గిరిధర్ తదితర టీడీపీ నాయకులతో కలిసి తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అల్లూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా అల్లూరు మండలంలో నీటి సమస్యలు పూర్తిగా పరిష్కరించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అంతేకాకుండా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీడీపీ సీనియర్ నాయకుడు బీద గిరిధర్ నీఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని మహానాడును విజయవంతం చేశారు.

# కావలిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి






కావలి: పవర్ (స్టాఫ్ రిపోర్టర్) మే:28 తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతి సందర్భంగా కావలి పట్టణంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ పరిశీలకులు జయంతి బాబు, టిడిపి పట్టణ కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే టిడిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పసుపు జెండాలు, ఎన్టీఆర్ చిత్రాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించి సామాన్య ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. పేదల సంక్షేమం, మహిళల గౌరవం, రైతుల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, పేదల సంక్షేమ కార్యక్రమాలు వంటి ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలతో ఎన్టీఆర్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, మంత్రి నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. "ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు కాదు.. తెలుగు వారి గౌరవానికి ప్రతీక. ఆయన చూపిన మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుంది" అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ,టిడిపి నాయకులు, మహిళా నాయకులు,యువత, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు..

# దగదర్తిలో చరిత్ర తిరగరాసేలా టీడీపీ మహానాడు వేడుకలు పసుపుమయంగా మారిన మండలం..

- ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఘన స్వాగతం.. భుజాలపై ఎత్తుకొని అభిమానం చాటుకున్న టిడిపి నాయకులు..
- దగదర్తి గడ్డపై ఎమ్మెల్యేపై పూల వర్షం.. నినాదాలతో మార్మోగిన సభ ప్రాంగణం..
- "దగదర్తి గడ్డ టిడిపి అడ్డ".. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానన్న ఎమ్మెల్యే..
- భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, మహిళలు, యువత..





దగదర్తి, కావలి పెన్ పవర్ (స్టాఫ్ రిపోర్టర్ ) మే :28 తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా దగదర్తి మండలం మొత్తం పండగ వాతావరణాన్ని తలపించింది. ఎక్కడ చూసినా పసుపు జెండాలు, భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు దర్శనమివ్వడంతో మండలం మొత్తం టిడిపి మయంగా మారింది. గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొనగా, దగదర్తి మండలంలోని కంచర్ల వెంకటేశ్వర భవనంలో మహానాడు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డప్పుల వాయిద్యాలు, నినాదాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. కొంతమంది కార్యకర్తలు ఎమ్మెల్యేను భుజాలపై ఎత్తుకొని తమ అభిమానాన్ని చాటుకోగా, మరికొందరు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం తెలిపారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పసుపు కండువాలతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది కార్యకర్తల కష్టంతో నిర్మితమైన పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని పేర్కొన్నారు. దగదర్తి మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. "దగదర్తి గడ్డ టిడిపి అడ్డ. ఇక్కడి నాయకులు, కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా" అని ఎమ్మెల్యే పేర్కొనగా కార్యకర్తలు భారీగా హర్షధ్వానాలు చేశారు. ప్రతి టిడిపి నాయకుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎన్ని రాజకీయ పరిస్థితులు ఎదురైనా దగదర్తి గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎప్పటికీ రెపరెపలాడుతూనే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని, వారి కష్టానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ దగదర్తి మండలంలో టిడిపికి అపారమైన ప్రజాభిమానముందని,

రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం మొత్తం నినాదాలు, హర్షధ్వానాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, పులి సీనయ్య, తాళ్లూరి సుధాకర్ నాయుడు, పాపన్న మల్లికార్జున్ రెడ్డి, మారుబైన గోపాల్, గున్నం హరి రెడ్డి, కిషోర్ రెడ్డి, మంద సీనయ్య, వడ్డే శ్రీకాంత్ నాయుడు, వడ్డే వినయ్, మండల టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, మహిళా నాయకులు, యువత, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్లస్టర్ ఇన్చార్జిగా నీలవల్లి.సిద్ధుల నాయుడు

## శక్తి వంచన లేకుండా పార్టీ కొరకు పని చేస్తా-సిద్ధుల నాయుడు

పెళ్లకూరు,పెన్ పవర్,మే 28 పెల్లకూరు మండలంలోని దిగువచావాలి గ్రామ కి చెందిన నీలవల్లి.సిద్దుల నాయుడు ను మండల క్లస్టర్ ఇన్చార్జిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగినది, ఈ సందర్భంగా సిద్దుల నాయుడు పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుచూ మన ప్రియతమ సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల.విజయశ్రీ, నియోజకవర్గ ఇన్చార్జి నెలవలు.సుబ్రహ్మణ్యం, మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి. కృష్ణయ్య, కార్యదర్శి చైతన్య కృష్ణారెడ్డి మండల సీనియర్ నాయకుల అందరి సహాయ సహకారాలతో ఏకగ్రీవముగా నాకు క్లస్టర్ ఇన్చార్జిగా బాధ్యతలు ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తున్నానన్నాడు 2021 వ సంవత్సరం నుండి మా నాన్న ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన రోజుల్లో నేను ఆయన పక్కనే ఉండి రాజకీయంగా గ్రామ ప్రజలకు సేవ చేశానని, అదేవిధంగా మండలంలో ఉన్న 36 బూతుల కు సంబంధించి నాయకులతో, కార్యకర్తలతో సమన్వయంతో మెలిగి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశాడు.

# బక్రీద్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న.. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





కావలి పెన్ పవర్( స్టాప్ రిపోర్టర్) మే:28 పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద ఉన్న మసీదులో గురువారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో కావలి శాసనసభ్యులు శ్రీమతి కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, సేవాభావం,సోదరభావానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ సమాజంలో ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని పెంపొందిస్తుందని ఆమె పేర్కొన్నారు. అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడం భారతీయ సంస్కృతికి గొప్ప నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా మసీదుకు వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముస్లిం పెద్దలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ, బక్రీద్ రోజున ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కావలి డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



కావలి పెన్ పవర్ ( స్టాప్ రిపోర్టర్) మే:28 మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గం ఇన్చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం కావలి డీఎస్పీ వి.వి. రమణ కుమార్‌ను కలిసి తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారం, ఫేక్ ఆడియోలు, మార్ఫింగ్ వీడియోల వ్యవహారంపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ముందుగా కావలి నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా కొంతమంది జనసేనకు చెందిన చోటా నాయకులు ఉద్దేశపూర్వకంగా ఫేక్ ఆడియోలు, మార్ఫింగ్ వీడియోలు సృష్టించి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై తమ పార్టీ నాయకులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఫేక్ ప్రచారాలకు పాల్పడుతున్న వారి పేర్లతో సహా పూర్తి వివరాలను డీఎస్పీకి అందజేశామని తెలిపారు. అలాగే తన ఇంటిని ముట్టడిస్తామని కొంతమంది జనసేన నాయకులు పిలుపునివ్వడం బాధాకరమని పేర్కొన్నారు. ఇటువంటి బెదిరింపులకు తాను భయపడనని, దమ్ము ధైర్యం ఉంటే తేదీ, సమయం ప్రకటించాలని, తమ కార్యకర్తలతో కలిసి తాము కూడా వస్తామని సవాల్ విసిరారు. తనపై విడుదల చేసిన ఆడియోలు, వీడియోలు నిజమైనవే అయితే అందులో తాను చిరంజీవి లేదా పవన్ కళ్యాణ్ ను దూషించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రతాప్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఫేక్ వీడియోలు, ఫేక్ ఆడియోలు తయారు చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారిపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జనసేనకు చెందిన కొంతమంది చిన్న స్థాయి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. కావాలని అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్న కొందరికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, కావలి ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# త్యాగ నిరతి కి నిదర్శన మే బక్రీద్.

## -- ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు.





తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 28. ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసానికి త్యాగనిరతికి నిదర్శనమే బక్రీద్ పండగని కొనియాడారు తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు. బక్రీద్ పండగను పురస్కరించుకొని తిరుపతి యూనివర్సిటీ సమీపంలోని ఈద్గా మైదానంలో గురువారం మత ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇబ్రహీం తన కుమారుడు ఇస్మాయిల్ ను బలివ్వడానికి సిద్ధపడగా దేవుడు ప్రత్యక్షమై జంతువును బలి ఇవ్వవలసిందిగా కోరాడు దీంతో మేకను బలి ఇచ్చిన ఒక భాగం పేదలకు, మరో భాగం బంధువులకు,మూడవ భాగం కుటుంబ సభ్యులకు వినియోగించి ఉదాహరణ చాటుకున్న వ్యక్తి ఇబ్రహీం అని కొనియాడారు. పేదలకు దానం చేయడమే ఈ పండగ ప్రత్యేకమని రంజాన్ తర్వాత వచ్చే పెద్ద పండుగ అని అన్నారు. పెద్ద ఎత్తున ఈద్గా కు చేరుకున్న ముస్లిం పెద్దలు పిల్లలు ఒకరు నొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం నమాజ్ లో ప్రార్థనలు చేసి అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పిల్లలు భారీ ఎత్తున చేరుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దేవాన్ష్ కళ్లజోడు తీసేస్తే.. మహానాడులో ఆసక్తికర చర్చ!

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజున యువనాడు అనే కార్యక్రమం ప్రారంభించాలనే ప్రతిపాదనతోపాటు, మంత్రి లోకేశ్ కుమారుడు దేవాన్ష్ అందచందాలపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

టీడీపీ 44వ మహానాడు ఉత్సాహంగా కొనసాగుతోంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడులో అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ తోపాటు పలువురు మంత్రులు, సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిధులు ఒక్కొక్కరుగా ప్రసంగిస్తున్నారు. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పలు తీర్మానాలు ప్రవేశపెడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజున యువనాడు అనే కార్యక్రమం ప్రారంభించాలనే ప్రతిపాదనతోపాటు, మంత్రి లోకేశ్ కుమారుడు దేవాన్ష్ అందచందాలపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

మహానాడు వేదికపై పార్టీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తీవ్రమైన భావోద్వేగంతో మాట్లాడిన ఆనంద సాగర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ అందం నందమూరి–నారా కుటుంబంలో ఒక్కరికే వచ్చిందని వ్యాఖ్యానించారు. మంత్రి లోకేశ్ కుమారుడు నారా దేవాన్ష్ అచ్చంగా సీనియర్ ఎన్టీఆర్ రూపంలో కనిపిస్తున్నారని, దేవాన్ష్ కళ్ల జోడు పెట్టుకుంటున్నారని, అది తీసేస్తే సీనియర్ ఎన్టీఆర్ మాదిరిగానే కనిపిస్తారని చెప్పారు. మహానాడు వేదికపై ఆనందసాగర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా ఆయన దేవాన్ష్ ను కీర్తించడంతో పార్టీ నేతలు సైతం అవాక్కయ్యారని చెబుతున్నారు.

**'మహానాడు' తరహాలోనే 'యువనాడు'**

ఇక ఆనందసాగర్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ ప్రతి ఏటా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 'మహానాడు' తరహాలోనే, అధినేత చంద్రబాబు పుట్టినరోజును కూడా ఒక పెద్ద పండుగలా నిర్వహించాలని ప్రతిపాదించారు. చంద్రబాబు జన్మదిన వేడుకలలో కేవలం కేక్ కటింగ్స్, అన్నదానం వంటి కార్యక్రమాలకే పరిమితం చేయకుండా.. పార్టీ శ్రేణులంతా కలిసి ఒక ఉత్సవంలా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలకు 'చంద్రనాడు' లేదా 'యువనాడు' అని పేరు పెట్టాలని ఆయన సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు.

**నెట్టింట వైరల్ అవుతున్న వ్యాఖ్యలు**

నారా దేవాన్ష్‌ను నేరుగా లెజెండరీ యాక్టర్ ఎన్టీఆర్‌తో పోల్చడం, అలాగే చంద్రబాబు బర్త్‌డేను 'చంద్రనాడు'గా సెలబ్రేట్ చేయాలనడంపై నెట్టింట ఆసక్తికర చర్చ జరుగుతోంది.

టీడీపీ శ్రేణులు ఈ వ్యాఖ్యలను సమర్థిస్తూ సోషల్ మీడియాలో షేర్ చేస్తుండగా.. ప్రత్యర్థి పార్టీల నేతలు, నెటిజన్లు మాత్రం ఇది కాస్త అతిశయోక్తిగా ఉందంటూ కామెంట్లు పెడుతున్నారని చెబుతున్నారు. ఏది ఏమైనా, ప్రస్తుతం మోకా ఆనంద సాగర్ చేసిన వ్యాఖ్యలు మాత్రం పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతున్నాయి.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

# షర్మిళకు రాజ్యసభ..

**కడప, మే 28, పెన్ పవర్:** దేశవ్యాప్తంగా రాజ్యసభ ఎన్నికల సందడి కనిపిస్తోంది. పది రాష్ట్రాల నుంచి 24 మంది ఎంపీలు పదవీ విరమణ చేస్తున్నారు. వారి స్థానంలో కొత్త వారి ఎంపికకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ నుంచి నలుగురు సభ్యులు పదవీ విరమణ చేయనుండగా.. ఆ పదవులన్నీ కూటమి ఖాతాలోనే పడనున్నాయి. మరోవైపు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు సైతం రాజ్యసభ పదవి ఖాయమని ప్రచారం నడుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశేఖరరెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ వైపునకు తిప్పేందుకు షర్మిల కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ప్రధానంగా ఆమెను కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎంపిక చేస్తారని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతానికి ఆమెకు సానుకూలమైన వాతావరణం ఉన్నట్లు తెలుస్తోంది.కర్ణాటక నుంచి ముగ్గురు సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ మూడు పదవులు కాంగ్రెస్ పార్టీకి దక్కనున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సైతం పదవీ విరమణ చేయనున్నారు. అయితే కర్ణాటకలో సీఎం మార్పు ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. అదే జరిగితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆశిస్తున్నారు. అయితే సిద్ధరామయ్య వర్గం దానిని అడ్డుకుంటోంది. మద్యేమార్గంగా మల్లికార్జున్ ఖర్గేకు ముఖ్యమంత్రి పదవి అప్పగించి..రాజ్యసభకు సిద్ధరామయ్యకు పంపిస్తారని తెలుస్తోంది. మరో రెండు రాజ్యసభ పదవుల్లో ఒకటి షర్మిల కు ఖాయం చేసినట్లు పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. అటు డీకే శివకుమార్ వర్గం సైతం షర్మిలకుమద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీని ఏర్పాటు చేశారు షర్మిల. కానీ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. విలీన సమయంలోనే షర్మిలకుగట్టి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ తరుపున రాజ్యసభ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సమాచారం. ఇప్పుడు దాని ప్రకారం కర్ణాటక నుంచి షర్మిలను ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఈ విషయంలోరాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. షర్మిలకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులను మరింతగా

ఆకర్షించవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన. వచ్చే ఎన్నికల నాటికి ఏపీలో సైతం ఓట్ల పరంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలంటే.. షర్మిల నాయకత్వాన్ని మరింత పెంచాలని ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# కొత్త విమానశ్రయాలకు రెడీ

**కాకినాడ, మే 28, పెన్ పవర్:** ఏపీలో కొత్తగా ఎయిర్‌పోర్ట్‌లకు సంబంధించి ప్రతిపాదనలు వచ్చిన సంగతి తెలిసిందే. కాకినాడ జిల్లాలో కూడా కొత్తగా ఎయిర్‌పోర్ట్‌ను ప్లాన్ చేయగా.. తుని–అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదించారు. తాజాగా విమానాశ్రయం సాధ్యతపై ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నివేదిక కోరింది. దీంతో కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎయిర్‌పోర్ట్

అంశంపై సమగ్ర సమాచారంతో ఓ నివేదికను సిద్ధం చేసి పంపించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా ఏడు ఎయిర్‌పోర్ట్‌లను ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రతిపాదనల్ని కేంద్రానికి పంపించగా..

ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. ఈ ఏడు విమానాశ్రయాల్లో కాకినాడ జిల్లాలో ప్లాన్ చేసిన ఎయిర్‌పోర్ట్ భూముల కేటాయింపునకు సంబంధించి కాస్త గందరగోళం ఏర్పడింది. తుని–అన్నవరం మధ్య ఏర్పాటు

చేయాలని భావించారు.. ఆ తర్వాత పాయకరావుపేట తుని మధ్యలో అంటూ ప్రచారం జరిగింది. అయితే మళ్లీ తుని–అన్నవరం మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఈ ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి అప్డేట్ వచ్చింది.ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. తుని–అన్నవరం మధ్య విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై నివేదిక ఇవ్వాలని కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుల్ని కోరింది. భూసేకరణకు సంబంధించి వివరాలు అడిగారు. ప్రభుత్వ భూముల లభ్యత, ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదించిన చోటి నుంచి రోడ్డు ఎంత దూరంలో ఉంది. నీళ్లు, విద్యుత్ సహా మిగిలిన సౌకర్యాలు ఉన్నాయా.. భూములకు సంబంధించిన సర్వే నంబర్లు, రికార్డులు వంటి అంశాలపై నివేదిక కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అధికారులు త్వరలోనే రంగంలోకి దిగి వివరాలు సేకరించి నివేదికను అందించనున్నారు.కాకినాడ జిల్లాలో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదన వచ్చిన సమయంలో తుని–అన్నవరం మధ్య తొండంగి మండలం బెండపూడి, పీఈ చిన్నాయిపాలెం మధ్య ప్లాన్ చేశారు. కొత్త విమానాశ్రయానికి అవసరమైన భూమిని కూడా గుర్తించారు. అలాగే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రాథమికంగా ఓ నివేదికను అందజేశారు. కోల్‌తా–చెన్నై నేషనల్ హైవే 16కు ఆనుకుని, అన్నవరం రైల్వేస్టేషన్‌కు మూడు కిలోమీటర్ల సమీపంలో స్థలాన్ని గుర్తించారు. 2024లో అప్పటి కాకినాడ జిల్లా కలెక్టర్ పీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నివేదికను అందజేశారు.. ఆ తర్వాత మళ్లీ ఈ కొత్త ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలపై క్లారిటీ రాలేదు.. తాజాగా మరోసారి వివరాలు కోరారు. ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే.. ఎయిర్ కార్గో ద్వారా కాకినాడ పోర్టు నుంచి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కంపెనీల నుంచి ఎగుమతులు చేయొచ్చంటున్నారు.

# టీడీపీకి గేమ్ ఛేంజర్ కానున్న మహిళా రిజర్వేషన్

**విజయవాడ, మే 28, పెన్ పవర్:**




మహానాడు వేదికగా టీడీపీ చరిత్రాత్మక ప్రకటన చేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండానే.. మహిళలకు 33 శాతం సీట్లు ఇవ్వబోతున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మహానాడులో తీర్మానం చేశారు. ఈ ఒక్క ప్రకటన.. ఏపీ రాజకీయాన్ని ఎలా మార్చబోతోంది. విపక్షాలకు ఒక రకంగా ఇది టీడీపీ విసిరిన సవాల్ అనుకోవచ్చా.. ఇప్పుడు వైసీపీ స్టాండ్ ఎలా ఉండే అవకాశంఉంది..మహానాడు మొదటిరోజే చరిత్రలో నిలిచే పోయే సంఘటన కనిపించింది. గతానికి భిన్నంగా హైబ్రిడ్ మోడల్‌లో మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. పూర్తిగా డిజిటల్ వేదికపై మీటింగ్స్ నిర్వహిస్తోంది.

స్త్రీశక్తి అనే థీమ్‌తో ఈసారి మహానాడు నిర్వహిస్తున్న టీడీపీ.. మహిళా సాధికారత, యువత పాత్ర, సామాజిక సమతుల్యత లాంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమాలను రూపొందించింది. ఐతే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహానాడు వేదిక నుంచి నారా లోకేష్.. భారీ అనౌన్స్‌మెంట్ చేశారు. మహిళల కోసం టీడీపీ తీసుకున్న చారిత్రక నిర్ణయాన్ని మహానాడు వేదికపై నుంచి ప్రకటించారు. మహిళా

రిజర్వేషన్‌తో సంబంధం లేకుండా.. భవిష్యత్‌లో అన్ని ఎన్నికల్లో మహిళలకు 33శాతం సీట్లు రిజర్వ్ చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఇదే ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్ అవుతోంది.ఎన్నికల టైమ్‌లో చాలా పార్టీలు మహిళా సాధికారత గురించి మాట్లాడతాయని.. ఐతే ఎలక్షన్స్ తర్వాత మహిళలను మర్చిపోతాయని.. టీడీపీ విధానం.. నినాదం రెండూ మహిళల అభ్యున్నతే అన్నారు లోకేశ్. మహిళల విషయంలో గతంలో టీడీపీ చారిత్రక నిర్ణయాలు తీసుకుంది. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు కల్పిస్తే.. చంద్రబాబు సీఎంగా విద్యా సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇప్పుడు పార్టీ అభ్యర్థుల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడంతో టీడీపీ మరో ముందుడుగు వేసింది. టీడీపీ నిర్ణయం అమల్లోకి వస్తే.. పొలిటికల్‌గా గేమ్‌ఛేంజర్‌గా మారే అవకాశాలు క్లియర్‌గాకనిపిస్తున్నాయ్. నెక్స్ట్ ఎన్నికల్లో సైకిల్ పార్టీకి అతి పెద్ద ఆయుధంగా మారే అవకాశం ఉంటుంది. ఐతే అటు టీడీపీ ఒక్క స్టేట్‌మెంట్‌తో.. విపక్షాలకు సవాల్ విసిరినట్లు కూడా అయింది. ఇది రాజకీయాన్ని

మలుపు తిప్పే అవకాశాలు లేకపోలేదనే చర్చ జరుగుతోంది.రిజర్వేషన్ బిల్లుతో సంబంధం లేకుండా.. మహిళలకు 33శాతం సీట్లు ఇస్తే మాత్రం.. దేశ రాజకీయాల్లోనే టీడీపీ ప్రత్యేక స్థానంలో ఉంటుంది.

ప్రకటనల సంగతి ఎలా ఉన్నా.. జాతీయ స్థాయిలో ఏ పార్టీ కూడా మహిళలకు కచ్చితంగా 33శాతం టికెట్లు ఇవ్వడం లేదు. చాలా పార్టీలు 10 నుంచి 18శాతం మాత్రమే ఇస్తున్నాయ్. ఇదంతా ఎలా

ఉన్నా.. ఇప్పుడు టీడీపీ చేసిన ప్రకటన వైసీపీని టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయ్. మహిళలకు సీట్ల కేటాయింపు విషయంలో ఆ పార్టీలు ఇదే దారిలో ప్రయాణించాల్సి ఉంటుంది. వాళ్లు కూడా 33శాతం సీట్ల కేటాయింపునకు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. . చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించే వీలుగా ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. మూడింట రెండు వంతు మెజారిటీ లేక వీగిపోయింది ఈ బిల్లు. అయితే ఈ బిల్లు ఇప్పుడు మరోసారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ఈ మహిళా బిల్లు పై గట్టిగానే మాట్లాడుతున్నారు. జాతీయస్థాయిలో మిగతా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ తరుణంలో మహానాడు వేదికగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై సంచలన నిర్ణయం తీసుకుంది తెలుగుదేశం పార్టీ.బిల్లు ఆమోదంతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33 శాతం మహిళలకు టిక్కెట్లు ఇస్తామని ప్రకటించింది తెలుగుదేశం.స్త్రీ శక్తి థీమ్ తో సాగిన మహానాడు లో అదే మహిళలకు సంబంధించి కీలక

ప్రకటన చేశారు నారా లోకేష్. పార్లమెంటులో బిల్లుతో సంబంధం లేకుండా 2029 ఎన్నికల్లో 33% మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించారు. అంటే వచ్చే ఎన్నికల్లో దాదాపు 50 మంది

మహిళా ఎమ్మెల్యేలు సభకు రానున్నారు అన్నమాట. ఇప్పటికే నాయకులు తమ మహిళా వారసులను రంగంలోకి దించారు. పార్టీతో పాటు పాలనలో భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇప్పుడు మహానాడువేదికగా యువరాజు లోకేష్ ప్రకటనతో సీనియర్ నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మహానాడు వేదికపై పెద్ద చర్చ నడిచింది. అయితే చాలామంది నేతలు కుమార్తెలు లేకపోవడంతో కోడళ్లను రంగంలోకి దించేందుకు అక్కడి నుంచే ప్రణాళిక మొదలుపెట్టారు. మొత్తానికైతే మహానాడు వేదికగా తొలి రోజు ఒక సంచలన నిర్ణయం వెలువడటం నిజంగా గొప్ప విషయమే.దీంతో రాజకీయ సమీకరణాలే మారిపోతాయ్. టీడీపీ చేసిన ఒక్క ప్రకటన.. ఆ పార్టీ విధానాలకు అనౌన్స్‌మెంట్‌లా మాత్రమే కాదు.. రాజకీయాన్ని మార్చబోయే అస్త్రంగా కనిపిస్తోంది. మిగతా పార్టీల రియాక్షన్ ఎలా ఉంటుంది.. ఎలాంటి

నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి

# విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్

**విశాఖపట్టణం, మే 28, పెన్ పవర్:** విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించి కన్సల్టెన్సీ సంస్థ రైట్స్ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. విశాఖపట్నంలో డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ 20 కిలోమీటర్లు కాకుండా 13 కిలోమీటర్లు సరిపోతుందని కేంద్రానికి తెలిపింది. వాస్తవానికి ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్లకు ప్రతిపాదనలు పంపింది.. కానీ 13 కిలోమీటర్లు సరిపోతుందని రైట్స్ చెబుతోంది.విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌కు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రం దగ్గర ఉన్నాయి. మొత్తం 20 కిలోమీటర్లు మేరు డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్‌ను ప్రతిపాదించగా.. ఈ అంశంపై సర్వే చేసిన రైట్స్ కన్సల్టెన్సీ మాత్రం 13 కిలోమీటర్లు చాలని కేంద్రానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. డబుల్ డెక్కర్ మెట్రో కారిడార్ గాజువాక నుంచి హనుమంతవాక వరకు సరిపోతుందని కేంద్రానికి రైట్స్ కన్సల్టెన్సీ సూచించినట్లు సమాచారం. విశాఖపట్నంలో ఏకంగా 140.13 కిలోమీటర్లు మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ముందుగా మొదటి దశలో 46.23 కిలోమీటర్ల పొడవున రూ.11,498 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు చేశారు.ఇంతలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నగరం మధ్యలోని నేషనల్ హైవే దగ్గర ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లై ఓవర్ నిర్మిస్తామని తెలిపింది. లంకెలపాలెం నుంచి మధురవాడ వరకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలో మెట్రో రైలు ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ కారిడార్ ప్రతిపాదన వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ 20 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ కారిడార్

ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ మెట్రో డబుల్ డెక్కర్ కారిడార్‌ను స్టీల్‌ప్లాంట్ నుంచి గాజువాక వరకు 5 కిలోమీటర్లు.. తాటిచెట్లపాలెం నుంచి మధురవాడ వరకు 15 కిలోమీటర్లు ప్లాన్ చేశారు. నేషనల్ హైవే మధ్యలో మెట్రో కారిడార్ స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు నిర్మించాలని భావించారు.ఈ ప్రతిపాదనతో భూసేకరణ అవసరం ఉండదని ఇలా డిజైన్ చేశారు. అలాగే మెట్రో ప్రాజెక్టు వ్యయం కూడా తగ్గుతుందన్నది భావించారు. మెట్రో కారిడార్ ఎన్‌హెచ్‌ఏఐ నిర్మిస్తామన్న ఫ్లైఓవర్‌పై వచ్చేలా డిజైన్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ కేంద్రానికి ఈ ప్రతిపాదనలకు సంబంధించిన డీపీఆర్‌ను

పంపింది. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగాయి.. ఈ క్రమంలో నగర ప్రజలు మెట్రో రైల్ వస్తే బావుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంతలో డబుల్ డెక్కర్ ప్రతిపాదనల్ని కుదించాలని రైట్స్ సంస్థ కేంద్రానికి సిఫార్సు చేయడం చర్చనీయాంశమైంది. 20 కిలో మీటర్లకు ప్రతిపాదిస్తే 13 కిలోమీటర్లకు కుదించడం దారుణమన్నారు.

# గుజరాత్ వర్సెస్ రాజస్థాన్ మధ్య హైవోల్టేజ్ పోరు..

# మ్యాచ్ టికెట్లు ఎక్కడ కొనాలంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL 2026)లో మరో హై-వోల్టేజ్ పోరుకు సమయం ఆసన్నమైంది. మే 29న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగబోయే క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (GT) వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ (RR) జట్ల మధ్య ఫైనల్ బెర్త్ కోసం హోరాహోరీగా తలపడబోతున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే గ్రాండ్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తో పోటీపడనుంది.

**న్యూ చండీగఢ్ రికార్డులు:**
ముల్లాన్‌పూర్‌లోని 'మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం సామర్థ్యం 38,000గా ఉంది. 2024 నుంచి ఇది పంజాబ్ కింగ్స్ జట్టుకు అధికారిక హోమ్ గ్రౌండ్‌గా మారిపోయింది.

**పిచ్ రిపోర్ట్:** ఇది బ్యాటింగ్‌కు ఎంతో అనుకూలమైన పిచ్. ఇక్కడ ఇప్పటివరకు 16 ఐపీఎల్ మ్యాచ్‌లు జరగ్గా.. మొదట బ్యాటింగ్ చేసిన జట్లు 8 సార్లు, ఛేజింగ్ చేసిన జట్లు 8 సార్లు గెలిచాయి.

**రాజస్థాన్ కిరాక్ రికార్డ్:** ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏంటంటే, రాజస్థాన్ రాయల్స్ ఈ మైదానంలో ఆడిన మొత్తం 4 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అజేయంగా నిలిచింది

**టికెట్లు ఎక్కడ కొనాలి?:**
క్వాలిఫయర్-2 మ్యాచ్ టికెట్లు District by Zomato యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

**టికెట్ ధరలు:** స్టాండ్‌లు, సీట్ల లభ్యతను బట్టి టికెట్ ధరలు రూ. 2,250 నుంచి రూ. 17,500 వరకు ఉన్నాయి. కస్టమర్లు తాజా ధరల కోసం డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ను చెక్ చేసుకోవచ్చు.

**టికెట్ బుకింగ్, ఎంట్రీ రూల్స్ ఇవే:**
స్టేడియానికి వెళ్లే ప్రేక్షకులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు నిర్వాహకులు కొన్ని కఠినమైన నిబంధనలను విధించారు.

**టికెట్ల పరిమితి:** ఒక ట్రాన్సాక్షన్‌కు గరిష్టంగా 4 టికెట్లు మాత్రమే బుక్ చేసుకోవచ్చు.. అంతకంటే ఎక్కువ టికెట్లు కావాలనుకుంటే bulkbooking@district.in ద్వారా కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

రెండేళ్లలోపు వారికి నో టికెట్: అన్ని వయసుల వారికి ప్రవేశం ఉంది. కానీ 2 సంవత్సరాల లోపు ఉన్నవారికి స్టేడియంలోకి వచ్చేందుకు టికెట్ అవసరం లేదు.. రెండు కంటే కంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ టికెట్ తప్పనిసరి.

మైనర్ల పర్యవేక్షణ: 18 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు కచ్చితంగా టికెట్ కలిగిన పెద్దల
పర్యవేక్షణలోనే స్టేడియంలోకి రావాల్సి ఉంటుంది.

గేట్ల ఓపెనింగ్ టైమింగ్: మ్యాచ్ రాత్రి 7:30 కి ప్రారంభమవుతుండగా, స్టేడియం గేట్లు సాయంత్రం 4:00గావీ కే ఓపెన్ అవుతాయి. ఎలాంటి రద్దీ లేకుండా ప్రవేశించడానికి ముందే టికెట్లను దగ్గర సిద్ధం చేసుకుని పెట్టుకోవాలి.

బుకింగ్ టైమర్: టికెట్లు కార్ట్‌లో యాడ్ అయిన తర్వాత బుకింగ్ పూర్తి చేయడానికి కేవలం 10 నిమిషాల సమయం మాత్రమే ఉంటుంది.

M-Tickets **నిబంధన:** టికెట్ కొనుగోలు చేసిన తర్వాత డిజిటల్ టికెట్లను (M-tickets) డౌన్‌లోడ్ చేయడానికి వీలుండదు. ఇవి కేవలం ఐఅర్‌తీఅష్ యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో మాత్రమే కనిపిస్తాయి. ఎంట్రీ దగ్గర దాన్నే చూపించాలి.

**రీఫండ్ పాలసీ:** ఐపీఎల్ టికెట్లు నాన్-కన్సిలబుల్, నాన్-రీఫండబుల్. ఒకవేళ మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండా పూర్తిగా రద్దయితేనే రీఫండ్ చేయబడుతుంది.

# 15 ఏళ్లకే కోట్లకు పడగెత్తిన వైభవ్... ఆస్తి ఎంతో తెలుసా?

- 15 ఏళ్లకే క్రికెట్‌లో సంచలనంగా మారిన వైభవ్ సూర్యవంశీ
- రూ.10 కోట్లకు పైగా చేరిన నికర ఆస్తి
- ముంబైలో ఖరీదైన ఫ్లాట్, లగ్జరీ కార్లు, కోట్ల రూపాయల కాంట్రాక్టులు
- స్పాన్సర్‌షిప్‌ల ద్వారా భారీగా పెరుగుతున్న సంపాదన



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారత క్రికెట్ ప్రపంచంలో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మారుమోగిపోతోంది. ఐపీఎల్ 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) తరఫున సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) పై కేవలం 29 బంతుల్లో 97 పరుగులు చేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఈ అద్భుత ప్రదర్శన తర్వాత అతని సంపాదన, నికర ఆస్తిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. చిన్న వయసులోనే ఈ యువ కెరటం రూ.10 కోట్లకు పైగా ఆస్తిని కూడబెట్టడం విశేషం.

**ఐపీఎల్ ద్వారా కోట్ల ఆదాయం**
2025 మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్‌ను రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. రెండో ఏడాది కూడా అదే మొత్తాన్ని జీతంగా అందుకుంటున్నాడు. దీంతో రెండేళ్లలో అతని ఐపీఎల్ జీతం రూ.2.2 కోట్లకు చేరింది. దీనికి అదనంగా ఆడిన ప్రతి మ్యాచ్‌కు రూ.7.5 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఇప్పటివరకు 22 మ్యాచ్‌లు ఆడిన వైభవ్‌కు కేవలం మ్యాచ్ ఫీజుల రూపంలోనే సుమారు రూ.1.65 కోట్లు అందాయి. అతని అద్భుత ఆటతీరు చూస్తుంటే, వేలంలో చెల్లించిన మొత్తం చాలా తక్కువ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆస్తులు.. ఖరీదైన బహుమతులు**
క్రికెట్ ఆదాయంతో పాటు వైభవ్‌కు విలువైన ఆస్తులు కూడా ఉన్నాయి. ముంబైలో సుమారు రూ.2.5 కోట్ల నుంచి రూ.3 కోట్ల విలువ చేసే విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను అతను కొనుగోలు చేశాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లా తాజ్‌పూర్‌లో ఉన్న అతని పూర్వీకుల ఇంటి విలువ కూడా రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉంటుందని అంచనా.
2025 ఐపీఎల్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ సాధించినందుకు బహుమతిగా రూ.17 లక్షల విలువైన టాటా కర్వ్ ఈవీ కారును గెలుచుకున్నాడు. రాజస్థాన్ రాయల్స్ సహ యజమాని రంజిత్ బర్తకూర్ అతనికి మెర్సిడెస్ బెంజ్ కారును బహుమతిగా ఇచ్చినట్లు సమాచారం. 2026 అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు అప్పటి బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నుంచి రూ.50 లక్షల నగదు బహుమతి కూడా అందుకున్నాడు.

**స్పాన్సర్‌షిప్‌లతో రెట్టింపు ఆదాయం**
ఐపీఎల్ జీతం, మ్యాచ్ ఫీజులు, ఆస్తులు, బహుమతుల విలువ కలిపి సుమారు రూ.7 కోట్లుగా ఉన్నప్పటికీ, వైభవ్‌కు పెరుగుతున్న స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు అతని నికర ఆస్తిని గణనీయంగా పెంచుతున్నాయి. వివిధ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా వస్తున్న ఆదాయంతో అతని మొత్తం నికర ఆస్తి విలువ రూ.10 కోట్లు దాటి ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఈ స్థాయిలో సంపాదించడం అతని ప్రతిభకు, భవిష్యత్తుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# వైభవ్ మామూలు ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తీయండి..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల వరద పారిస్తున్న 15 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీపై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో ఆసక్తికర కామెంట్స్ చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 రన్స్ చేసి, త్రుటిలో ఫాస్టెస్ట్ సెంచరీ చేసే అవకాశాన్ని మిస్ చేసుకున్న వైభవ్ బ్యాటింగ్ కి ఆర్. అశ్విన్ ఫిదా అయ్యారు.


**వైభవ్‌కి దిష్టి తీయండి:**
నేను 15 ఏళ్ల కుర్రాడి కార్డును ఉపయోగించాలనుకోవడం లేదు.. కానీ, ఈ స్థాయి మానసిక పరిపక్వత సాధించడానికి ఈ వయసులో అతను ఎన్ని మ్యాచ్‌లు ఆడాడో చెప్పండి?.. సూర్యవంశీ ఒక సాధారణ ఆటగాడు కాదు.. అతనికి దిష్టి తగలకుండా చూసుకోవాలని వాళ్ళ అమ్మనాన్నలకు రవిచంద్రన్ అశ్విన్ సూచనలు చేశాడు.

**వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకతలు:**
సీజన్ లోపలే అద్భుతమైన మార్పులు: ఈ సీజన్ ఆరంభంలో షార్ట్ బాల్స్‌ను నేరుగా ఆడటానికి ప్రయత్నించినప్పుడు వైభవ్ టాప్ ఎడ్జ్ అవుతుండేది. కానీ, కేవలం ఒకే సీజన్ వ్యవధిలో తన బ్యాటింగ్‌ను మార్చుకున్నాడు.. ఎలిమినేటర్‌లో థర్డ్ మ్యాన్ మీదుగా అతను కొట్టిన ఆ అప్పర్ కట్ సిక్సరే అందుకు నిదర్శనం.. అంత త్వరగా తప్పులు సరిదిద్దుకోవడం గొప్ప విషయం అని పేర్కొన్నాడు.

# రష్మికపై ప్రేమతో మెడలో ఆర్!



రుహి సింగ్ యొక్క వైబ్రెంట్ పోర్షే ఫోటోషూట్



టాలీవుడ్ స్టార్ కపుల్స్ విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నల క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. పెళ్లికి ఉందే ఇద్దరు ఎంతో వైరల్ అయిన జోడీ. వివాహం అనంతరం అదే నెట్టింట సంచలనం సృష్టిస్తున్నారు. తాజాగా ఎయిర్‌పోర్ట్‌లో కలిసి ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఈ వీడియోలో విజయ్ దేవరకొండ మెడలో ధరించిన ఓ స్పెషల్ చైన్, దానికి ఉన్న పెండెంట్ అభిమానుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తుంది. ఆ పెండెంట్‌పై -=- అనే అక్షరం స్పష్టంగా కనిపిస్తుండటంతో.. నెటిజన్లు దీనిపై భిన్న రకాలుగా స్పందిస్తున్నారు. విజయ్ దేవరకొండ భార్య రష్మిక మందన్నపై ఉన్న ప్రేమను వ్యక్తపరచడానికి ఆర్ అనే అక్షరం ఉన్న పెండెంట్‌ను ధరించాడని అభిమానులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు దీన్ని విజయ్ దేవరకొండకు సంబంధించిన -మంగళసూత్రం- అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. సాధారణంగా భర్త పేరు వచ్చేలా భార్యలు ఆభరణాలు ధరించడం చూస్తుంటాం. కానీ ఇక్కడ విజయ్ భార్య పేరులోని మొదటి అక్షరాన్ని పెండెంట్‌గా మార్చుకుని మెడలో వేసుకోవడం సరికొత్త -హస్బెండ్ గోల్స్- ను సెట్ చేసిందని అభిమానులు ప్రశంసిస్తున్నారు.

ఈ పెండెంట్ వెనుక భార్యపై ప్రేమే కాదు మరో ఆసక్తికరమైన ప్రచార కోణం కూడా ఉందనే చర్చ నడుస్తోంది. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జంటగా నటిస్తోన్న తదుపరి చిత్రం పేరు -రణబాలి-. ఈ సినిమా పేరు కూడా -=- అక్షరంతోనే ప్రారంభం కావడంతో? విజయ్ ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా అటు భార్యపై ప్రేమాభి మానాలను, ఇటు సినిమా ప్రమోషన్‌ను ఒకే పెండెంట్‌తో మేనేజ్ చేస్తున్నాడంటూ కొందరు అభిప్రాయ పడుతున్నారు. వివాహం తర్వాత ఈ క్రేజీ కపుల్ కలిసి నటిస్తోన్న మొదటి చిత్రం -రణబాలి- కావడం గమనార్హం. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పీరియాడిక్ డ్రామా 1854 నుండి 1878 మధ్య కాలంలో జరిగిన కొన్ని చారిత్రక అంశాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. చరిత్ర పుస్తకాల్లో మరుగున పడిపోయిన కొన్ని వాస్తవ సంఘటనలను, లభించిన రికార్డుల ద్వారా ఈ సినిమాలో చూపించబోతున్నట్లు సమాచారం. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

మరి -ఆర్- వెనుక ఉన్న అసలు సంగతి తేలాలంటే? విజయ్-రష్మికలో ఎవరో ఒకరు ఓపెన్ అయితే తప్ప ఆ గుట్టు వీడదు. సాధారణంగా ఇలాంటి సూచికలు చాలా మంది సెలబ్రిటీల మెడలో కనిపించడం సహజమే. వాటి గురించి కలిసినప్పుడు ప్రశ్నించినా? ఏమంత ఎగ్జైట్ మెంట్ గా భావించని సమాధానాలే వస్తుంటాయి.

మృణాల్ ఠాకూర్ చిక్ ఇండోర్ లుక్‌లో క్యాజువల్ గ్లామ్‌ని పునర్నిర్వచించాడు



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com